




గ్రీన్ హైడ్రోజన్ హబ్ నిర్మించే ప్రదేశం ఇదే

ప్రధాని పర్యటనకు సర్వం సిద్ధం

నేడే ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నరేంద్రమోదీ బహిరంగ సభ







దత్ ఐలాండ్ సమీపంలో గల వంటిల్లు ప్రాంతం నుంచి వేదిక వరకూ రోడ్ షో

- పాల్గొననున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్‌కల్యాణ్

- మైదానంలో రెండు వేదికలు
- ఒకటి అతిథుల కోసం, మరొకటి సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన కోసం
- ప్రధాన వేదికకు ఎదురుగా 33 గ్యాలరీలు
- గ్యాలరీల్లో ఎల్‌ఈడీ స్క్రీన్లు ఏర్పాటు
- రెండో మైదానంలో 15 వేల మంది కూర్చునేందుకు అనువుగా టెంట్లు

విశాఖపట్నం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): **ప్రధాని నరేంద్రమోదీ పర్యటనకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో బుధవారం సాయంత్రం నిర్వహించనున్న బహిరంగ సభలో ప్రధానితో పాటు గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్‌కల్యాణ్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు పాల్గొననున్నారు.**

కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారిగా ప్రధాని రాష్ట్రానికి వస్తుండడంతో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. బహిరంగ సభ, రోడ్ షోలను విజయవంతం చేసేందుకు వారం రోజులుగా సన్నాహాలు చేస్తోంది. మూడు లక్షల మందిని సమీకరించాలని ప్రణాళిక రూపొందించింది. సభకు రెండు లక్షలు, రోడ్ షోకు లక్ష మంది వచ్చేలా ఏర్పాట్లు చేస్తోంది. ఉత్తరాంధ్రలో నాలుగు జిల్లాల నుంచి జనాలను తరలిస్తున్నారు. ఇందుకు సుమారు ఏడు వేల వాహనాలను వినియోగిస్తున్నారు. పొరుగు జిల్లాల నుంచి ... మిగతా 8వ పేజీలో



ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో పూర్తయిన ప్రధాన వేదిక నిర్మాణం. (మరిన్ని ఫొటోలు 8వ పేజీలో)

బల్క్ డ్రగ్ పార్క్‌కు నేడు శ్రీకారం

ప్రధాని మోదీ వర్చువల్‌గా శంకుస్థాపన ▸ రాజయ్యపేట వద్ద ఏర్పాట్లు

నక్కపల్లి, జనవరి 7: నక్కపల్లి మండలంలో ఏర్పాటు చేయనున్న బల్క్ డ్రగ్ పార్కుకు ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం సాయంత్రం విశాఖ నుంచి వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు ప్రత్యక్షంగా వీక్షించేందుకు రాజయ్యపేట గ్రామం వద్ద అధికారులు ఏర్పాట్లు చేశారు. షెడ్డు వేసి పలుచోట్ల ఎల్‌ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. నర్సీపట్నం ఆర్డీవో వీవీ రమణ, తహసీల్దార్ నరసింహమూర్తి, ఎంపీడీవో సీతారామరాజు ... మిగతా 8వ పేజీలో



ప్రధాని మోదీ బల్క్‌డ్రగ్ పార్క్‌కు వర్చువల్‌గా శంకుస్థాపన చేసే కార్యక్రమాన్ని వీక్షించడానికి రాజయ్యపేటలో పూర్తయిన ఏర్పాట్లు

పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ హబ్

నేడు ప్రధాని మోదీ వర్చువల్‌గా శంకుస్థాపన

- 80 గిగావాట్ల విద్యుదుత్పత్తి
- రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడి
- ప్రత్యక్షంగా, పరోక్షంగా 57 వేల మందికి ఉపాధి

అచ్యుతాపురం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పూడిమడక సమీపంలో ఎట్టకేలకు ఎన్‌టీపీసీ విద్యుత్ కేంద్రం ఏర్పాటు కానున్నది. ఎన్‌టీపీసీ అనుబంధ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్మించే 'గ్రీన్ హైడ్రోజన్ హబ్'కు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారం విశాఖ నుంచి వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.1.85 లక్షల కోట్ల వ్యయంతో దీనిని నిర్మించనున్నారు. 2028 నాటికి ఇక్కడ హైడ్రోజన్ విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించాలన్నది లక్ష్యం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటైతే ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 57 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యం 80 గిగావాట్లు. రాష్ట్ర ప్రభుత్వ వినతి మేరకు ఇందులో సింహభాగం ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించాలని కేంద్రం నిర్ణయించినట్టు తెలిసింది. వాస్తవంగా పదేళ్ల క్రితమే ఎన్‌టీపీసీ ఇక్కడ సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్‌ను నిర్మించాల్సి వుంది. 2015లో సీఎంగా వున్న నారా చంద్రబాబునాయుడు పూడిమడక-అచ్యుతాపురం రోడ్డులో రాంబిల్లి మండలం పూడి గ్రామం వద్ద 1,200 ఎకరాలు కేటాయించారు. సముద్ర తీరంలో నిర్మించే తొలి థర్మల్ విద్యుత్ కేంద్రంగా ప్రసిద్ధి చెందింది. రూ.28,828.29 కోట్ల అంచనా వ్యయంతో నాలుగు వేల మెగావాట్ల (ఒక్కో యూనిట్ వెయ్యి మెగావాట్ల సామర్థ్యం) విద్యుదుత్పత్తి చేయాలన్నది ప్రణాళిక. ఆస్ట్రేలియా నుంచి బొగ్గును దిగుమతి చేసుకోవడానికి పూడిమడక వద్ద హార్బర్ నిర్మించడానికి ప్రభుత్వం రూ.300 కోట్లు మంజూరు చేసింది. అనంతరం ఎన్‌టీపీసీ యాజమాన్యం విద్యుత్ కేంద్రానికి కేటాయించిన భూమి చుట్టూ ప్రహరీగోడ నిర్మించింది. ప్రధాన ప్లాంట్ నిర్మాణ పనులు మొదలయ్యే తరుణంలో కేంద్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వం నుంచి నాడు టీడీపీ వైదొలగడంతో ఆస్ట్రేలియా నుంచి బొగ్గు దిగుమతి వీలుకాదని కేంద్రం ప్రకటించింది. దీంతో ఈ ప్రాజెక్టు పట్టాలెక్కలేదు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఎన్‌టీపీసీ విద్యుత్ కేంద్రంలో ఎటువంటి కదలికలేదు. కాగా పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటును తగ్గించాలని, గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పూడిమడక వద్ద ఎన్‌టీపీసీ ఆధీనంలో వున్న భూమిలో గ్రీన్ హైడ్రోజన్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. దీంతో మోదీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎన్‌టీపీసీ అనుబంధ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్మించే ఈ ప్రాజెక్టుకు 'గ్రీన్ హైడ్రోజన్ హబ్'గా పేరు పెట్టారు.

నేడు ప్రధాని, సీఎం, డిప్యూటీ సీఎం రాక

ప్రధాని విశాఖలో ఉండేది 2.55 గంటలే...

విశాఖపట్నం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి కె.పవన్ కల్యాణ్ బుధవారం విశాఖ వస్తున్నారు. ప్రధాని మధ్యాహ్నం 2.05 గంటలకు ఢిల్లీ నుంచి బయలుదేరి సాయంత్రం 4.20 గంటలకు ఐఎన్ఎస్ డేగాలో దిగుతారు. అక్కడ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రోడ్డు మార్గంలో తాటిచెట్లపాలెం జంక్షన్, ఫ్లైఓవర్, దత్ ఐలాండ్ మీదుగా 4.40 గంటలకు ఏయూ ఎకనామిక్స్ విభాగం ఎదురుగా ఉన్న వెంకటాద్రి వంటిల్లు వద్దకు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్‌షోలో పాల్గొంటారు. వెంకటాద్రి వంటిల్లు నుంచి త్రీటౌన్ పోలీస్ స్టేషన్ జంక్షన్ మీదుగా 5.30 గంటలకు ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్మించిన సభా వేదిక వద్దకు చేరుకుంటారు. 5.30 గంటల నుంచి 6.45 గంటల వరకు ప్రధాని వేదికపై ఉంటారు. తరువాత రోడ్డు మార్గాన బయలుదేరి రాత్రి 7.10 గంటలకు ఎయిర్‌పోర్టుకు చేరుకుని, 7.15 గంటలకు ప్రత్యేక విమానంలో భువనేశ్వర్ వెళతారు.

బెంగళూరు నుంచి చంద్రబాబు..

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బుధవారం మధ్యాహ్నం బెంగళూరు నుంచి 12.55 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. రోడ్డు మార్గాన 1.35 గంటలకు పోర్టు గెస్ట్ హౌస్‌కు వెళతారు. మధ్యాహ్నం 3.45 గంటలకు గెస్ట్ హౌస్ నుంచి బయలుదేరి సాయంత్రం నాలుగు గంటలకు ఐఎన్ఎస్ డేగాకు చేరుకుంటారు. 4.15 గంటలకు ప్రధాని నరేంద్రమోదీకి స్వాగతం పలికి ఆయనతోపాటు రోడ్డుమార్గాన వెంకటాద్రి వంటిల్లు వద్దకు చేరుకుని రోడ్ షో, అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారు. సభ ముగిసిన తరువాత తిరిగి ఎయిర్‌పోర్టుకు చేరుకుని...ప్రధానికి వీడ్కోలు పలికి, రాత్రి 7.30 గంటలకు విమానంలో విజయవాడ వెళతారు. కాగా డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మధ్యాహ్నం 12 గంటలకు విశాఖ చేరుకుని నోవాటెల్‌కు వెళతారు. అక్కడ విశ్రాంతి తీసుకుని సాయంత్రం నాలుగు గంటలకు ఐఎన్ఎస్ డేగాకు వెళతారు. ప్రధానికి స్వాగతం పలికి ఆయనతోపాటు రోడ్‌షో, బహిరంగ సభలో పాల్గొంటారు. సభ ముగిసిన తరువాత తిరిగి విజయవాడ వెళతారు.

గురువులు అడ్డదారి

తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లలో చదివిస్తూ.. ప్రభుత్వ పాఠశాలల్లో పేర్లు నమోదు

- నర్సీపట్నం మండలంలో రెండు ఎంపీపీ పాఠశాలల్లో డిప్యూటీ డీఈవో విచారణ
- ఇద్దరు విద్యార్థులు గుర్తింపు
- గోప్యత పాటిస్తున్న విద్యా శాఖ అధికారులు



నర్సీపట్నం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న కొంత మంది ఉపాధ్యాయులు అడ్డదారిలో నడుస్తున్నారు. తమ పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నట్టు పేర్లు నమోదు చేసి, ప్రైవేటు స్కూళ్లలో చదివిస్తున్నారు. మరోవైపు రాజకీయ నాయకులు, స్థానిక ప్రజాప్రతిధుల ఒత్తిళ్ల లేదా సిఫారసుతో ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల పేర్లను ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్ చేస్తున్నారు. వీటిపై ఫిర్యాదులు అందడంతో నర్సీపట్నం, రోలుగుంట, గొలుగొండ, చోడవరం మండలాల్లో విద్యా శాఖ అధికారులు విచారణ చేపట్టారు. వాస్తవమని తేలడంతో చర్యలకు ఉపక్రమించారు. చోడవరం మండలంలో ఆరుగురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. నర్సీపట్నం మండలంలో ఇద్దరు ఉపాధ్యాయులు ఈ తరహా అక్రమాలకు పాల్పడినట్టు గుర్తించారు. ఒకటి, రెండు రోజుల్లో వీరిపై చర్యలు తీసుకుంటారని తెలిసింది.

కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో నడుస్తున్న జవహర్ నవోదయ విద్యాలయాల్లో సీట్లకు డిమాండ్ అధికంగా వుంటుంది. ఇందులో ప్రవేశాలకు గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రాధాన్యం వుంటుంది. దీంతో నవోదయలో సీటు కోసం తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిస్తూ మరోవైపు ప్రత్యేకంగా కోచింగ్ కూడా ఇప్పిస్తుంటారు. అయితే కొంతమంది ఉపాధ్యాయులు తమ పిల్లలకు నవోదయ విద్యాలయంలో సీటు సాధించడం కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. తమ పిల్లలను ప్రైవేటు/ కార్పొరేట్ పాఠశాలల్లో చదివిస్తూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నట్టు రికార్డుల్లో పేర్లు నమోదు చేస్తున్నారు. విద్యార్థి ప్రభుత్వ పాఠశాలకు హాజరు కాకపోయినప్పటికీ రోజూ బడికి వస్తున్నట్టు హాజరు నమోదు చేస్తున్నారు. మరోవైపు గ్రామాల్లో కొంతమంది వ్యక్తులు తమ పిల్లలకు నవోదయ విద్యాలయంలో సీటు సాధించడానికి ప్రైవేటు పాఠశాలల్లో చదివిస్తూ రాజకీయ నేతలు, ప్రజా ప్రతినిధుల సిఫారసులతో ప్రభుత్వ పాఠశాలల్లో పేర్లు నమోదు చేయిస్తున్నారు. వీరికి కొంతమంది ఉపాధ్యాయులు సహకరిస్తున్నారు. ఈ తరహా ప్రవేశాలపై ఫిర్యాదులు రావడంతో జిల్లా విద్యా శాఖ అధికారి గిడ్డి అప్పారావునాయుడు ఆదేశాలతో ఎలమంచిలి డిప్యూటీ డీఈవో అప్పారావు సోమవారం నర్సీపట్నం మండలంలో విచారణ చేశారు. రెండు ఎంపీపీ పాఠశాలల్లో ఒక్కొక్కరు చొప్పున విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల్లో చదువుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో పేర్లు నమోదైనట్టు గుర్తించారు. అయితే ... మిగతా 8వ పేజీలో

చోడవరం మండలంలో ఆరుగురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు

చోడవరం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): చోడవరం మండలంలో ఆరుగురు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో పేర్లు నమోదు చేయించుకుని, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నట్టు విద్యా శాఖ అధికారులు గుర్తించారు. ఇందుకు బాధ్యులైన ఆరుగురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్టు తెలిసింది. వీరిలో ఇద్దరు ఉపాధ్యాయులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చదివిస్తూ, తాము పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాల రికార్డుల్లో నమోదు చేశారు. మిగిలిన నలుగురు ఉపాధ్యాయులు స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతల సిఫారసులు, తెలిసిన వారి ఒత్తిళ్లతో వారి పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నట్టు చూపించినట్టు సమాచారం. మొత్తం ఆరుగురు ఉపాధ్యాయులకు డీఈవో షోకాజ్ నోటీసులు జారీ చేసినట్టు ఉపాధ్యాయ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది. అయితే ఆ ఉపాధ్యాయులు ఎవరన్నది వెల్లడించడానికి విద్యా శాఖ అధికారులు విముఖత చూపుతున్నారు.

తాండవ రైతు ఆనందం

అత్యవసర పనులకు రూ.2.1 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం

- గేట్లు, అక్విడక్టులకు మరమ్మతులు, కాలువల్లో పూడిక తీత
- అత్యధిక పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి
- వచ్చే ఖరీఫ్‌నాటికి పూర్తిచేయాలని ఆదేశం



కుడికాలువలో పేరుకుపోయిన పూడిక, నాచు

నాతవరం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): సాగునీటి రంగానికి ఎవరి హయాంలో మేలు జరుగుతుందో తాండవ ప్రాజెక్టు రైతులకు అర్థమైంది. ఈ ప్రాజెక్టు నిర్వహణ, అభివృద్ధి పనులకు గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో కనీసస్థాయిలో కూడా నిధులు మంజూరు చేయలేదు. మరోవైపు అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కూడా గడవక ముందే కూటమి ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలకు పైగా నిధులు విడుదల చేసింది. వెంటనే పనులు మొదలుపెట్టి, వచ్చే ఖరీఫ్‌నాటికి పూర్తిచేయాలని అధికారులను ఆదేశించింది.

అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో ఆరు మండలాల పరిధిలో 52 వేల ఎకరాలకు సాగునీరు అందించే తాండవ రిజర్వాయర్ ప్రాజెక్టు అత్యవసర పనులకు రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల 10 లక్షల రూపాయలు మంజూరు చేయడంతో ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పనులు పూర్తయితే చివరి భూములకు కూడా సకాలంలో నీరు ... మిగతా 8వ పేజీలో



ప్రధాని సభను విజయవంతం చేయండి

» నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యేలు సుందరపు విజయకుమార్, బండారి, ఆర్‌డీసీ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు పిలుపు


హరిపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

రాంబిల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : విశాఖలో బుధవారం జరగనున్న ప్రధాని మోదీ బహిరంగ సభకు అంతా విజయవంతం చేయాలని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, కొత్తపేట ఎమ్మెల్యే బండారి సత్యానంద, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మండలంలోని హరిపురంలోని జనసేన పార్టీ కార్యాలయంలో కూటమి నాయకులు, అధికారులతో మంగళవారం ఇందుకు సంబంధించి సమావేశం నిర్వహించారు. మోదీ సభకు నియోజకవర్గం నుంచి వేల సంఖ్యలో తరలి వెళ్లేవిధంగా కూటమి శ్రేణులు సమాయత్తం కావాలని కోరారు. ఎలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ లాలం భవాని, రాష్ట్ర యాద కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, జనసేన, బీజేపీ రాంబిల్లి, అచ్యుతాపురం మండల శాఖల అధ్యక్షులు పప్పల నూకన్నదొర, భైలపూడి శ్రీరామదాసు, కారే రాముడు తదితరులు పాల్గొన్నారు.

ఎలమంచిలి : కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వస్తున్న ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సభను అంతా విజయవంతం చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందం, ఆర్‌డీసీ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావులు టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం ఎలమంచిలిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటైన సమావేశంలో మాట్లాడారు. ఈ అభివృద్ధి పనులతో వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. నియోజకవర్గం నుంచి సుమారు పది వేల మంది పైబడి తరలి వెళ్లేందుకు తగిన ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేతలు కొలుకులూరి విజయ్‌బాబు, కొఠారు సాంబ, రాజాన సూర్యనాగేశ్వరరావు, ఆడారి ఆదిమూర్తి, కరణం రవి, దాడి చంద్రశేఖర్, ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి : విశాఖలో ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేయడానికి నక్కపల్లి మండలం నుంచి సుమారు రెండు వేలమందిని తరలిస్తున్నామని ఎంపీడీవో సీతారామరాజు, తహసీల్దార్ నర్సింహమూర్తి తెలిపారు. మంగళవారం ఇందుకు సంబంధించి పలు ప్రభుత్వశాఖల అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. నక్కపల్లి మండలం నుంచి ప్రజలను విశాఖ తరలించేందుకు 30 బస్సులను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ప్రసాద్, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేశ్, ఈవోఆర్‌డీ శ్రీను తదితరులు పాల్గొన్నారు.


ఎలమంచిలిలో మాట్లాడుతున్న కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందం


గ్రీన్‌హైడ్రో హబ్ ప్రాంతంలో ఏర్పాట్లపై ప్రగడ, చలపతిరావు ఆరా

గ్రీన్ హైడ్రోజన్ హబ్ ప్రాంతాన్ని పరిశీలించిన నాయకులు

అచ్యుతాపురం : పూడిమడక వద్ద బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ పద్ధతిలో శంకుస్థాపన చేయనున్న ఎన్‌టీపీసీ గ్రీన్‌హైడ్రో హబ్ ప్రాంతాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, మాజీ జెడ్పీ చైర్మన్ లాలం భవానీ భాస్కర్ పరిశీలించారు. ఈకార్యక్రమానికి సుమారు 12 వందల మంది హాజరవుతారని అధికారులు అంచనావేశారు. వీరికి తగ్గట్లు చేస్తున్న ఏర్పాట్లను వీరు పరిశీలించారు. వీరి వెంట కూటమి నాయకులు రాజాన రమేష్ కుమార్, ధూళి రంగనాయకులు, జనపరెడ్డి శ్రీనివాసరావు, రాజాన సన్యాసినాయుడు, భైలపూడి శ్రీరామదాసు, కూండ్రపు నాయుడు బాబు, జనపరెడ్డి నర్శింగరావు, బీవీఎస్ వర్మ, మేరుగు బాపునాయుడు, యాండ్ర అప్పలనాయుడు తదితరులు ఉన్నారు.

ఇంటర్వ్యూ..

సాగునీటి వనరుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

» గొర్లి శ్రీరామమూర్తి, ఏఈ, జలవనరుల శాఖ

పాయకరావుపేట మండలంలో అధ్వాన స్థితికి చేరిన సాగునీటి వనరులను హోం మంత్రి వంగలపూడి అనిత సహాయ సహకారాలతో దశలవారీగా అభివృద్ధి చేసి పంట పొలాలకు పూర్తిస్థాయి నీరందించేందుకు కృషి చేయనున్నామని జలవనరుల శాఖ పాయకరావుపేట సెక్షన్ ఏఈ గొర్లి శ్రీరామమూర్తి తెలిపారు. మంగళవారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. - పాయకరావుపేట



ప్రశ్న : వచ్చే ఖరీఫ్ నాటికి మండలంలో పంట భూములకు పూర్తిస్థాయిలో సాగునీరందించే అవకాశం ఉందా ?

జవాబు : ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన రూ.31.42 లక్షలతో అత్యవసరంగా మండలంలోని ఏడు పంచాయతీల్లోని సాగునీటి కాలువల మదుములు, గేట్ల మరమ్మతు పనులు పూర్తి చేస్తాం. వీటితో పాటు సాగునీటి కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించి వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందించేందుకు కృషిచేస్తున్నాం.

ప్రశ్న : తాండవ నదికి రక్షణ గోడ నిర్మాణం ఎప్పుడు చేపడతారు ?

జవాబు : పాయకరావుపేట వరద ముంపుబారిన పడకుండా పట్టణ పరిధిలో సుమారు 2.5 కిలో మీటర్లున్న తాండవ నదిని ఆనుకుని సీసీ రక్షణ గోడ నిర్మాణానికి రూ.87.82 కోట్లతో ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపాం. ఆ నిధులు మంజూరైన వెంటనే పనులను ప్రారంభిస్తాం.

ప్రశ్న : తాండవ నదిలోకి మురుగునీరు చేరకుండా చేపట్టే చర్యలు ఏమిటి ?

జవాబు : పాయకరావుపేట పంచాయతీ పరిధిలోని కాలువలతో పాటు, పక్కనే ఉన్న తుని పట్టణంలోని మురుగు కాలువల నుంచి తాండవ నదిపై ఉన్న మినీ ఆనకట్టల మధ్య స్టోరేజీ ఏరియాలోకి మురుగు చేరకుండా ఉండేందుకు చర్యలు చేపట్టేందుకు యోచిస్తున్నాం. ఇందులో భాగంగా ఆనకట్టలు దాటిన తరువాత నేరుగా నదిలోకి మురుగును మళ్లించేందుకు ఈ రెండు పట్టణాల అధికారులతో చర్చలు జరపనున్నాం.

ప్రశ్న : మండలంలో సాగునీటి కాలువల రక్షణకు అవసరమైన లస్కర్లు ఉన్నారా ?

జవాబు : సుమారు 14వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందిస్తున్న కాలువల రక్షణకు పదిమంది లస్కర్లు ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం ఒక లస్కరు, ఏఈగా నేను మాత్రమే పనిచేస్తున్నాం.

అపరాల సాగులో యాజమాన్య పద్ధతులతో మేలు


మూలజంపలో మాట్లాడుతున్న ఏవో సుమంత

రాంబిల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : అపరాల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయాధికారిణి సి.సుమంత అన్నారు. మూలజంప, మామిడివాడ గ్రామాల్లో మంగళవారం పొలం బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ సాగులో ఎటువంటి ఇబ్బందులున్నా తమ దృష్టికి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ఉపాధ్యక్షుడు అందుకూరి ప్రసాద్, సర్పంచ్ వేగి అచ్చియ్యన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు హెరిటేజ్ డెయిరీ బోనస్


పాడి రైతులను సన్మానిస్తున్న డెయిరీ ప్రతినిధులు

రాంబిల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : కొండలదేవునిపాలెంలో హెరిటేజ్ డెయిరీకి పాలు పోసే రైతులకు డెయిరీ రీజనల్ మేనేజర్ పి.తులసీనాయుడు మంగళవారం సంక్రాంతి బోనస్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముగ్గురు పాడిరైతులను సన్మానించి వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డెయిరీ మేనేజర్ క్రూండపు శేషు, హెచ్‌పీఆర్ పి.శివరాం, పాడిరైతులు పాల్గొన్నారు.

సమష్టి కృషితో పాఠశాలను అభివృద్ధి చేయండి


సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకుడు విజయ్‌బాబు

ఎలమంచిలి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : పాఠశాలల అభివృద్ధి సమష్టిగా కృషి చేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొలుకులూరి విజయ్‌బాబు అన్నారు. మంగళవారం పురుషోత్తపురం జెడ్పీ హైస్కూలులో ప్రధానోపాధ్యాయిని శోభారాణి, పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షుడు చింతాడ నూకరాజు, కమిటీ సభ్యులతో ఏర్పాటైన సమావేశంలో మాట్లాడారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యల పెంచడంతో పాటు చక్కని ఫలితాలు సాధించే బాధ్యతను అంతా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ మండల ఇన్‌చార్జ్ వెంకునాయుడు, ఎక్స్ అఫిషియో సభ్యులు కాళ్ల రామ్మూర్తి, రుత్తల వెంకటరమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'పెదపల్లి రోడ్డు వద్ద అప్రోచ్ రోడ్డు నిర్మాణం'


అప్రోచ్‌రోడ్డు మంజూరు పత్రాన్ని అందుకుంటున్న నాయకులు

ఎలమంచిలి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : మునిసిపాలిటీ పరిధిలోని నాలుగు గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ తీసుకున్న చొరవతో ఆయా గ్రామాలకు త్వరలో మోక్షం కలుగనుందని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు బొద్దపు శ్రీనువాసరావు అన్నారు. మంగళవారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ పోలవరం కాలువ జేఈ రాజేంద్ర ప్రసాద్ పెదపల్లి రోడ్డు పోలవరం కాలువ వద్ద అప్రోచ్ రోడ్డు నిర్మాణం లేకపోవడాన్ని పరిశీలించారన్నారు. అనంతరం ఈ రోడ్డు నిర్మాణానికి అవసరమైన మంజూరు పత్రాన్ని అందజేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ సభ్యుడు బొద్దపు నాగేశ్వరావు, జనసేన కోర్ కమిటీ ప్రతినిధి పల్లా సత్యనారాయణ, నీటిపారుదల సంఘం అధ్యక్షుడు మరిసా సత్తిబాబు, బొద్దపు గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయరంగానికి ప్రభుత్వం పెద్దపీట

» సాగునీటి సంఘాల సమావేశంలో తోట నగేశ్, పెదిరెడ్డి చిట్టిబాబు

పాయకరావుపేట, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల ఎన్నికైన సాగునీటి సంఘాల పాలకవర్గాలు సాగునీటి కాలువల అభివృద్ధికి కృషిచేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేశ్ అన్నారు. మంగళవారం స్థానిక జలవనరుల శాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సాగునీటి సంఘాల ఆత్మీయ సమావేశానికి ఆయనతో పాటు టీడీపీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నగేశ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సుమారు 20వేల ఎకరాలకు సాగునీరు, సుమారు 50 గ్రామాలకు తాగునీరందించడమే లక్ష్యంగా పాయకరావుపేట వద్ద తాండవ నదిపై మినీ ఆనకట్టలు ఏర్పాటుకు తామెంతో కృషిచేశామన్నారు. గత ప్రభుత్వ హయాంలో మండలంలో సాగునీటి కాలువల అభివృద్ధికి ఒక్క రూపాయికూడా మంజూరుకాక కాలువలు పూడిక పేరుకుపోయి, మదుములు, గేట్లు పాడై సాగునీటి కోసం రైతులు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారన్నారు. ఈ ఏడాది ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు మాట్లాడుతూ హోం మంత్రి వంగలపూడి అనిత కృషితో పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరుచే సేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మండలంలో సాగునీటి కాలువ అభివృద్ధికి ఇప్పటికే సుమారు రూ.32 కోట్లు విడుదలయ్యాయని, మిగిలిన పంట కాలువల అభివృద్ధికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అనంతరం మండలంలో ఇటీవల ఎన్నికైన సాగునీటి సంఘాల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ ఏఈ జి.శ్రీరామూర్తితో పాటు కూటమి నాయకులు చిక్కాల శ్రీను, చించలపు పద్దు, రావాడ గోవింద రెడ్డి, ఎగదాసు నానాజీ, మంచాల గాంధీ తదితరులు పాల్గొన్నారు.


ముఠా కాలువ సంఘం పాలకవర్గాన్ని సన్మానించిన నాయకులు

బల్క్‌డ్రగ్ పార్కు వద్దంటూ వినూత్న నిరసన

» కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకుని రాజయ్యపేట తీరంలో జలదీక్ష

నక్కపల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : ప్రజలకు, పర్యావరణానికి, ప్రకృతికి హాని కలిగించే బల్క్ డ్రగ్ పార్కు శంకుస్థాపనను ప్రధాని మోదీ విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సీపీఎం నేతలు వినూత్నరీతిలో నిరసన తెలిపారు. రాజయ్యపేట సముద్రతీరంలో జలదీక్ష పేరుతో కొందరు కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకుని మండలంలో బల్క్‌డ్రగ్ పార్కు వద్దంటూ నినాదాలు చేశారు. సీపీఎం నాయకులు ఎం.సత్యనారాయణ, రాజేశ్ మాట్లాడుతూ విదేశాల్లో ప్రజలు తిరస్కరించిన బల్క్ డ్రగ్ పార్కును నక్కపల్లి మండలంలోని పల్లెల్లో ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మైలపల్లి మహేశ్, జాను, కోడ కాశీరావు, నూకరాజు, కొండమ్మ, బొంది చినతల్లి, గోసల రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.


జలదీక్షలో భాగంగా తీరంలో నిరసన తెలుపుతున్న సీపీఎం నేతలు

ప్రజారోగ్య పరిరక్షణపై ఆశ వర్కర్లు మరింత దృష్టి : డీఎంహెచ్‌వో


ఆశ, ఏఎన్‌ఎంల సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో రవికుమార్

మునగపాక, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : ప్రజల ఆరోగ్యాన్ని నిరంతరం పరిరక్షించే బాధ్యత ఆశ వర్కర్లపై ఉందని డీఎంహెచ్‌వో రవికుమార్ అన్నారు. ఇక్కడి పీహెచ్‌సీని మంగళవారం ఆయన సందర్శించారు. తొలుత రికార్డులను పరిశీలించి, ఆస్పత్రికి వస్తున్న రోగుల సంఖ్యల సంఖ్య, అందుతున్న వైద్య సేవలపై వైద్యాధికారిణి డాక్టర్ విమలగిరిని అడిగి తెలుసుకున్నారు. పాము, కుక్క కాట్లకు సంబంధించిన వ్యాక్సిన్లు నిరంతం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లతో సమావేశమయ్యారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి వివరించారు. మరింత బాధ్యతతో పనిచేసి శాఖకు మంచిపేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆర్.దేవకాంత తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా కార్యదర్శి గృహ నిర్బంధం


గృహ నిర్బంధంలో అప్పలరాజు

ఎస్.రాయవరం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : ప్రధాని మోదీతో పాటు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు బుధవారం విశాఖనగరానికి రానున్న నేపథ్యంలో మండలంలోని ధర్మవరం అగ్రహారం గ్రామానికి చెందిన సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.అప్పలరాజును పోలీసులు మంగళవారం గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి ఉద్యమాల ద్వారా పోరాటాలను ఆపలేరన్నారు. నక్కపల్లి మండలం రాజయ్యపేట ప్రాంతంలో పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగించే బల్క్ డ్రగ్స్ కంపెనీ ఏర్పాటు చేయవద్దని, వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ నిర్వాసితులకు ప్యాకేజీ పరిహారం ఇవ్వాలని నిర్వాసితుల తరఫున పోరాడుతూనే ఉంటామన్నారు. ఇదిలావుంటే, అప్పలరాజు గృహ నిర్బంధంపై సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎం.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు అడ్డరోడ్డులో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల ప్రసాద్, నాగేశ్వరరావు, రమణ, కర్ణం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశి ఉత్సవ పోస్టర్ ఆవిష్కరణ

మునగపాక, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలో పాటిపల్లి గ్రామంలో కొండపై కొలువుదీరిన అహోబిల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరగనున్న ముక్కోటి ఏకాదశి ఉత్సవ పోస్టర్‌ను ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి ఎంతో పవిత్రమైనదన్నారు. నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని చేపడుతూ స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఉత్తరద్వార దర్శనం ఎంతో పుణ్యఫలమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరశురాం, నాయకులు ఆడారి గోవింద, కొయిలాడ జగదీశ్, మొల్లేటి భోగేష్ తదితరులు పాల్గొన్నారు.

150 మందికి ఉచిత దంత వైద్య పరీక్షలు

అచ్యుతాపురం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): సెజ్ పునరావాస కాలనీ (దిబ్బపాలెం)లో సెయింట్ గోబిన్ కర్మాగారం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 150 మందికి దంత పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. వైద్యాధికారులు డాక్టర్ సుధీర్, సోని తదితరులు పాల్గొన్నారు.

ఆటో, మోటారు కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

» ఎలమంచిలి సదస్సులో ఉపాధ్యక్షుడు ఎస్.కె.రెహ్మాన్

ఎలమంచిలి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో ఆటో, మోటారు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.కె. రెహ్మాన్ డిమాండ్ చేశారు. ఎలమంచిలి పెంజెరువు సమీపంలో ఆటో, మోటారు వర్కర్ల సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో, మోటారు రంగంలో ఉన్న కార్మికులు ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులతో కొట్టిమిట్టాడుతున్నారన్నారు. ఈ తరుణంలో జీఓ నంబరు 21, 31లను తీసుకొచ్చి వేలాది రూపాయల అపరాధ రుసుములను ఆర్టీయే, పోలీసుల కేసులు ద్వారా వసూలు చేస్తుండడం తగదన్నారు. ఈ కార్మికులకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం పట్టణ, రూరల్ ఎస్ఐలు సావిత్రి, ఉపేంద్రలు మాట్లాడుతూ వాహనాలను నడుపుతున్నవారంతా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. ఏఐటీయూసీ నాయకుడు గనిశెట్టి ఏసుదాసు మాట్లాడుతూ కార్మికులంతా ఐకమత్యంగా ఉండాలన్నారు. జిల్లా ఆటో యూనియన్ కార్యదర్శి కాశిబాబు, స్థానిక ఆటో కార్మిక సంఘం ప్రతినిధులు అల్లిమళ్ల నాగు, కొఠారు తాతాజీ, బంగారి అప్పలనాయుడు, లక్ష్మీబాబు, ఎస్.శివ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు రెహ్మాన్

కృష్ణావతారంలో పాండురంగస్వామి



పాయకరావుపేట, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని పాండురంగస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న ధనుర్మాసో త్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారు శ్రీకృష్ణావ తారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తొలుత ఆలయ ప్రధానార్చకులు కృష్ణస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి వారిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఆలయ ఈవో కె.దివ్యతేజ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఉపాధి పనులపై సిబ్బందికి శిక్షణ

రాంబిల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉపాధి పనులపై సిబ్బందికి శిక్షణ తరగతులను నిర్వహించారు. ఎంపీడీవో జయమాధవి మాట్లాడుతూ అర్హులందరికీ ఈ పథకం వర్తించేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రాధాన్యతా క్రమంలో గ్రామాల్లో పనులు చేపట్టాలని సూచించారు. అంతకుముందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం

రాంబిల్లి, జనవరి 7(ఆంధ్రజ్యోతి) : మండలంలోని మామిడివాడలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ వెంకట్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి ఇటువంటి సదస్సులు దోహదపడతాయన్నారు. అనంతరం పలువురి నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ త్రిమూర్తులు, వీఆర్వో కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పాములవాకలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన


నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న లాలం కాశీనాయుడు

కోటవురట్ల, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పాములవాక పంచాయతీ శివారు పట్టాలమ్మతల్లి గుడి వెనుక నుంచి భీమిరెడ్డిపాలెం తారు రోడ్డు నిర్మాణానికి టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, మండల శాఖ అధ్యక్షుడు జానకి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు వేచలపు జనార్దన్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ రోడ్ల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలకు ఆర్థిక సాయం


పాఠశాల నిర్వాహకులకు చెక్కును అందజేస్తున్న పవన్ విజయ్

అచ్యుతాపురం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : జనసేన మండల ప్రధాన కార్యదర్శి కె.పవన్ విజయ్ కొండకర్లలోని ఇచ్ఛా ఫౌండేషన్‌లో గల దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలకు మంగళవారం ఇరవై వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి పిల్లలను ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



తూటిపాలలో దివ్యాంగ పింఛన్‌దారుడ్ని విచారణ చేస్తున్న వైద్య బృందం

దివ్యాంగ పింఛన్లపై వైద్య బృందం విచారణ

మాకవరపాలెం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలో దివ్యాంగుల పింఛన్లపై వైద్య బృందం మంగళవారం విచారణ ప్రారంభించారు. స్థానిక వైద్యాధికారి శ్రీవిద్య ఆధ్వర్యంలో తూటిపాల, జి.కోడూరు, పాపయ్యపాలెం తదితర గ్రామాల్లో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ దివ్యాంగుల పింఛన్ల పత్రాలను పరిశీలిస్తున్నామని, అన్ని గ్రామాల్లో తనిఖీ చేస్తామని చెప్పారు. విచారణ నివేదికను ప్రభుత్వానికి అందిస్తామన్నారు. కార్యక్రమంలో సచివాలయ, వైద్య ఉద్యోగులు పాల్గొన్నారు.

నాతవరంలో కేజీహెచ్ వైద్యుల పరిశీలన



దివ్యాంగుల పింఛన్లపై విచారణ చేస్తున్న వైద్యాధికారులు

నాతవరం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలో దివ్యాంగుల పింఛన్లపై కేజీహెచ్ వైద్యులు మంగళవారం విచారణ చేపట్టారు. లబ్ధిదారులకు ఇళ్లకు వెళ్లి పరిశీలన చేస్తున్నారు. ఈ సందర్భంగా కేజీహెచ్ వైద్యుడు వి.సత్యరాజు మాట్లాడుతూ నాతవరంలో దివ్యాంగురాలు హరితతో పాటు మరో ముగ్గురు పింఛన్లపై విచారణ చేపట్టామన్నారు. వీరంతా పింఛన్‌కు అర్హులుగానే గుర్తించామన్నారు. రెండో విడత మరి కొందరిని విచారించి ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామన్నారు. కార్యక్రమంలో వైద్యులు నవీన్, ఎస్.ప్రసన్న పాల్గొన్నారు.

బీజేపీలోకి డాక్టర్ కిల్లాడ సత్యనారాయణ



పురందేశ్వరితో డాక్టర్ కిల్లాడ సత్యనారాయణ

నర్సీపట్నం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కిల్లాడ వెంకట సత్యనారాయణ బీజేపీలో చేరారు. విశాఖపట్నంలో ఎంపీ సీఎం రమేశ్ సమక్షంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పార్టీ కండువా కప్పి ఆయన్ని పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, రాష్ట్ర జనరల్ సెక్రటరీ కాశీరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాధవ్, మంత్రి మధుకర్‌జీ పాల్గొన్నారు.

గిడుతూరు-సుంకపూర్ రోడ్డుకు మోక్షం

- ఎట్టకేలకు రూ.1.85 కోట్లతో నిర్మాణం
- రెండు మండలాల ప్రజలకు ఉపయుక్తం
- ఐదేళ్ల ఎదురుచూపులు ఫలించిన సమయం
- కూటమి ప్రభుత్వంపై ప్రజల హర్షం

ఐదేళ్ల ఎదురుచూపులు ఫలించాయి.. రెండు మండలాల ప్రజల ఆశలు నెరవేరాయి.. దశాబ్దాలుగా వేధిస్తున్న రహ'దారి' సమస్యలు తీరనున్నాయి.. కూటమి ప్రభుత్వం పుణ్యమాని గిడుతూరు-సుంకపూర్ రోడ్డు నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి.



గిడుతూరు--సుంకపూర్ రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్న దృశ్యం

మాకవరపాలెం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మాకవరపాలెంలో మండలంలోని గిడుతూరు, అటు కోటవురట్ల మండలంలోని సుంకపూర్ గ్రామానికి అతి దగ్గర ఈ రహదారి ఉంటుంది. ఈ రోడ్డు నిర్మాణం ద్వారా మాకవరపాలెం మండలం నుంచి కోటవురట్ల మండలానికి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరం వస్తుంది. అయితే ఎన్నో సంవత్సరాలుగా ఈ రోడ్డు అస్తవ్యస్తంగా ఉండడంతో రెండు మండలాల ప్రజలు రాకపోకలకు అష్టకష్టాలు ఎదుర్కొంటున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లు ఈ రోడ్డును పట్టించుకునే నాథులే లేకపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు దీనిపై దృష్టిసారించారు. ఈ మేరకు గిడుతూరు-సుంకపూర్ రోడ్డు నిర్మాణానికి రూ.1.85 కోట్లు మంజూరు చేశారు. ఈ నిధులతో సుమారు 2.5 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనులను అధికారులు చేపడుతున్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే రవాణా సమస్య తీరడంతో పాటు గిడుతూరు, సుంకపూర్ గ్రామాలకు చెందిన భూములకు అధిక ధరలు వస్తాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే ఈ రోడ్డు పనులు చేపట్టడంతో రెండు మండలాల రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

12న నవోదయ మోడల్ పరీక్ష

నర్సీపట్నం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఈ నెల 12న నవోదయ మోడల్ పరీక్ష నిర్వహిస్తామని సంఘం ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షుడు డీజీ నాథ్ తెలిపారు. ఐదు రోడ్ల కూడలిలోని జడ్పీహెచ్ స్కూల్ ఆవరణలో మంగళవారం ఈ పరీక్ష ప్రచార కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం, గోపాలపట్నం, అరకులోయ, నర్సీపట్నం, చోడవరం, అనకాపల్లి ప్రాంతాల్లో ఈ పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. ఏఎంఆర్ షీటు, 24 పేజీల బుక్‌లెట్‌తో పరీక్ష ఉటుందన్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు కింద ప్రతీ విద్యార్థి రూ.30 చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు. బాగా రాసిన విద్యార్థులకు ప్రతీ సెంటర్ నుంచి ఐదు బహుమతులు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కేవీ రమణ, రాష్ట్ర కౌన్సిలర్ అల్లు అప్పారావు, కార్యదర్శులు జీవీ రమేష్, ఎ.రమణమూర్తి పాల్గొన్నారు.

అపరాల సాగుపై అవగాహన అవసరం

గొలుగొండ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): అపరాల సాగుపై అవగాహన అవసరమని ఏవో సుధారాణి చెప్పారు. ఏటిగైరంపేటలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తొలి దశలోనే తెగుళ్లను అరికట్టాలని చెప్పారు. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలపై వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రామకృష్ణ, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్

కృష్ణాదేవిపేట, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): గొలుగొండ మండలంలోని ఏఎల్‌పురం హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకు అల్లాడ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ అల్లాడ సురేశ్ మంగళవారం స్టడీ మెటీరియల్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టడీ మెటీరియల్ ద్వారా టెన్త్ విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో రాణించాలని కోరారు. జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా ఉపాధ్యక్షుడు వూడి చక్రవర్తి మాట్లాడుతూ ఈ మెటీరియల్ విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాతకేడీపేట ఉప సర్పంచ్ డి.సహదేముడు, జనసేన నాయకులు ఈర్లే చిన్ని, జి.శివాజీ, ఎ.గోపి, ప్రసాద్ పాల్గొన్నారు.

గుండుపాలలో పశువైద్య శిబిరం



పాడి రైతులకు మందులు పంపిణీ చేస్తున్న ఏడీ రాంబాబు

గొలుగొండ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుండుపాల గ్రామంలో మంగళవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. 37 పశువులకు, 116 గొర్రెలకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ ఏడీ రాంబాబు మాట్లాడుతూ పశువులకు వైద్యం ద్వారా చూడుకట్టేలా మందులు అందిస్తామన్నారు. పశుగ్రాసం పెంపకంతో పశువులకు మంచి మేత అందుతుందన్నారు. పోషకాలు కలిగిన పశుగ్రాసంతో పాల దిగుబడి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో పశు వైద్యులు పుష్ప, శిరీషా, హరిప్రియ, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులో 26 వినతులు

కృష్ణాదేవిపేట, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): పాతకృష్ణాదేవిపేటలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 26 వినతులు వచ్చాయని డిప్యూటీ తహసీల్దార్ వెంకటచైన్లు తెలిపారు. వీటిలో పట్టాదారు పాస్‌పుస్తకాల్లో విస్తీర్ణం హెచ్చుతగ్గులు, పేర్లు మార్పులుచేర్పులు కోసం ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డీటీ కొండబాబు, ఆర్ఐ నాగరాజు, సర్వేయర్ సత్యనారాయణ, వీఆర్‌వో శ్రీనివాస్, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, సర్పంచ్ వి.సత్యంనాయుడు, ఉప సర్పంచ్ డి.సహదేముడు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు నాగేశ్వరావు, కూటమి నాయకులు చిన్ని, జి.శివాజీ, ఎం.వరహాలబాబు, రైతులు పాల్గొన్నారు.

సాగుదారులకు పట్టాలు ఇవ్వాలి

నాతవరం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): కురువాడలో సాగులో ఉన్న గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని మండల కోఆప్షన్ సభ్యులు షేక్ రజాక్ కోరారు. మంగళవారం జరిగిన సదస్సులో వినతిపత్రం అందించారు. ప్రభుత్వాలు మారుతున్నా సాగుదారులకు పట్టాలు మాత్రం ఇవ్వడం లేదని వాపోయారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు పట్టాలు ఇవ్వకుంటే గిరిజనులతో కలిసి పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వాసు, మండల సర్వేయర్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

పండగ సెలవులకు ఊరెళితే సమాచారం ఇవ్వండి

-బి.అప్పలరాజు, సీఐ, చోడవరం



ప్రశ్న: సంక్రాంతి సెలవుల్లో దొంగతనాల నిరోధానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

జవాబు: సంక్రాంతి సెలవులకు ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు ముందుగా మాకు సమాచారం ఇస్తే అలాంటి ఇళ్లపై నిఘా పెడతాం. దొంగతనాల నిరోధానికి అవసరమైన చర్యలు తీసుకుంటాం. అలాగే అనుమానితుల కదలికలపై పండగ రోజుల్లో మా నిఘా ఉంటుంది.

ప్రశ్న: సంక్రాంతి సందర్భంగా కోడి పందాలు, జూదం కట్టడికి ఏం చర్యలు తీసుకుంటున్నారు

జవాబు: సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామాల్లో కోడి పందాలు నిర్వహించే వారికి ఇప్పటికే ముందస్తు హెచ్చరికలు జారీ చేశాం. అలాగే పేకాట శిబిరాలు, జూదం నిర్వహించే వారిపై కఠిన చర్యలు తప్పవు. ఇప్పటికే ఈ మూడు అంశాలకు సంబంధించి సర్కిల్ పరిధిలోని ప్రజాప్రతినిధులకు కూడా సమాచారం ఇచ్చాం.

ప్రశ్న: పట్టణంలో పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్య నియంత్రణపై మీ స్పందన..?

జవాబు: ఈ సమస్య పరిష్కారానికి ప్రధానంగా ఆర్టీసీ కాంప్లెక్స్, కొత్తూరు జంక్షన్, కళాశాల జంక్షన్‌లో పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా పోలీసులు ఉంచాం. అలాగే రద్దీగా ఉండే పూర్ణా థియేటర్ రోడ్డు, లక్ష్మీపురం రోడ్డు, దేవరాపల్లి రోడ్డులో సైతం ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చాం.

ప్రశ్న: పట్టణ శివారు ప్రాంతాల్లో పెరిగిన బహిరంగ మద్యపాన నియంత్రణపై మీ చర్యలు...?

జవాబు: పట్టణ శివారు ప్రాంతాల్లో బహిరంగ మద్యం తాగేవారిని గుర్తించి స్టేషన్‌కు తీసుకువచ్చి కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాం. మరోసారి పట్టుబడితే వారిపై కేసులు తప్పవని హెచ్చరిస్తున్నాం. అలాగే రాత్రి వేళల్లో శివారు ప్రాంతాల్లో పోలీసు గస్తీని పెంచాం.

-చోడవరం

'జర్నలిస్టుల సమస్యలపై రాజీ లేని పోరాటం'

నర్సీపట్నం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్నామని జాతీయ జర్నలిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన ఏపీడబ్ల్యూజేఎఫ్, ఏపీబీజేఏ నర్సీపట్నం ప్రెస్ క్లబ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ల మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు. పట్టణ సీఐ గోవిందరావు మాట్లాడుతూ సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని మీడియా అడ్డుకట్ట వేయాలని సూచించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు జి.శ్రీనివాస్, ఐ.ఈశ్వరరావు, కింతాడ మదన్, బి.ప్రసాద్, ఎం.రాజు పాల్గొన్నారు.

10న ఆర్చరీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

పరవాడ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల జూనియర్ ఆర్చరీ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనేందుకు ఈ నెల 10న క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్టు ఉమ్మడి విశాఖ జిల్లా ఆర్చరీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.నిశాంత్ తెలిపారు. పి.బోనంగి సాంస్కృతి గ్లోబల్ స్కూల్‌కు చెందిన ఆర్చరీ ప్రాంగణంలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రికర్వ్, కాంపౌండ్, ఇండియన్ రౌండ్ విభాగాల్లో పోటీలు జరుగుతాయన్నారు.

ముగిసిన దేవానంద మహరాజ్ ఆరాధనోత్సవాలు



ముగింపోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు

దేవరాపల్లి, జనవరి7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తపెంట గ్రామంలో రెండు రోజులుగా జరుగున్న దేవానంద మహరాజ్ ఆరాధనోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ దేవానంద మహరాజ్ దేశ, విదేశాల్లో శిష్యగణంతో ఖ్యాతి సాధించారన్నారు. అనంతరం దేవానంద ఆశ్రమంలో ఆయన చిత్రపటానికి పూజలు చేసి హారతులిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, పీవీజీ కుమార్, ఎంపీపీ చింతల. బుల్లిలక్ష్మి, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, నాయకులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, నీలిమా వెంకటరావు, చిరికి గోవింద, బూరే బాబూరావు, దేవానంద స్వామీ ఆధ్యాత్మిక జీవన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభోత్సవంలో సర్పంచ్ కళావతి తదితరులు

మాడుగుల, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మాడుగుల నుంచి కేజే పురం గ్రామా నికి వెళ్లే మార్గ మధ్యలో ఉన్న స్వయంభూ ఉమా పార్వతి భీమలింగేశ్వర స్వామి ఆలయానికి సీసీ రోడ్డు నిర్మాణానికి మంగళవారం గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి శంకుస్థాపన చేశారు. ఎంపీటీసీ సభ్య రాలు కుక్కర మహేశ్వరి తన నిధులు రూ.ఐదు లక్షల కేటాయించడంతో ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, ఎడ్ల హేమంత్‌కుమార్, కుక్కర శ్రీధర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

రోలుగుంటలో తాగునీటి సమస్యపై ఆగ్రహం

- పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం చూపడం తగదు
- మండల సర్వసభ్య సమావేశంలో పలువురు సభ్యులు



తాగునీటి సమస్య పరిష్కరించాలనికోరుతున్న ఎంపీటీసీ సుర్ల రామకృష్ణ

రోలుగుంట, జనవరి 7(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం రోలుగుంటలో తాగునీటి సమస్య పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యాన్ని పలువురు సభ్యులు నిలదీశారు. ఇక్కడి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటైంది. ఈ సందర్భంగా రోలుగుంట ఎంపీటీసీ సుర్ల రామకృష్ణ తదితరులు మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి ట్యాంకు సామర్థ్యం చాలకపోవడం వల్ల తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా అయినా గ్రామస్థుల నీటి కష్టాలు తీర్చాలని ఆయన కోరారు. రోలుగుంటకు అదనంగా మంచినీటి పథకాన్ని మంజూరు చేస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరావు మాట్లాడుతూ పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఏపీవో ఈశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో వ్యవసాయ అనుసంధాన పనులు చేయడానికే ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. జగనన్న కాలనీలో ఉపాధి హామీ పథకం కింద ఇచ్చిన లేఅవుట్లు చదునుకు సొంత డబ్బులు చెల్లించి ఐదేళ్లు గడుస్తున్నా నేటికీ బిల్లులు మంజూరు కాలేదని కుసర్లపూడి సర్పంచ్ మడ్డు అప్పలనాయుడు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. అనంతరం ఏవో విజయలక్ష్మి మాట్లాడుతూ పీఎం కిసాన్ పథకం కింద లబ్ధి పొందే ప్రతి రైతుకు కేంద్ర ప్రభుత్వ యూనిక్ ఐడీని అందిస్తుందని చెప్పారు. దీని నమోదుకు రైతులంతా సహకరించాలని కోరారు. ఈ ఐడీ లేనిపక్షంలో పీఎం కిసాన్ సొమ్ము జమకాదన్నారు. ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ హెల్త్ వెల్‌నెస్ కేంద్రాలు, ఆర్‌ఎస్‌కే కేంద్రాల భవనాల పనులు పలు పంచాయతీల్లో మధ్యలోనే నిలిచిపోయాయన్నారు. వీటిని పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు దృష్టి సారించాలని కోరారు. అనంతరం పలువు అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో నాగేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ శంకర్‌రావు, వివిధ శాఖల అధికారులతో పాటు ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మోదీ పర్యటనను విజయవంతం చేయండి

- కూటమి శ్రేణులకు ఎమ్మెల్యే రాజు పిలుపు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు, చిత్రంలో జనసేన నేత పీవీఎస్ఎన్ రాజు

చోడవరం, జనవరి7 (ఆంధ్రజ్యోతి) : ప్రధాని మోదీ బుధవారం చేపట్టనున్న విశాఖ పర్యటనను అంతా విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో అధికారులు, కూటమి నేతలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రతి పంచాయతీకి బస్సులు కేటాయిస్తున్నారని, ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు, సామాన్య ప్రజలు మోదీ సభకు తరలివచ్చేలా నాయకులు బాధ్యత తీసుకోవలసి ఉందన్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకుని వచ్చే బృహత్తర కార్యక్రమం చేపట్టడంతో పాటు, విశాఖ రైల్వే జోన్ కలసాకారం అవుతున్న సందర్భంగా ఈ సభను విజయవంతం చేయవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎస్ఎన్ రాజు మాట్లాడుతూ మోదీ సభను కూటమి శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఆంజనేయులు, తహసీల్దార్ రామారావు, సీఐ అప్పలరాజు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లునాయుడు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ గంగాధర్, జనసేన నాయకులు సిరిపురపు రమేష్, గూనూరు మూలినాయుడు, బీజేపీ నాయకులు కందర్ప రమణమూర్తి, ఎంపీపీ గాడి కాసు, వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావులతో పాటు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

కె.కోటపాడు : ప్రధాని మోదీ విశాఖ పర్యటనను అంతా విజయవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షురాలు పైలా అమ్మాజీ పిలుపునిచ్చారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు శరగడం సన్యాసినాయుడుతో కలిసి ఆమె ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. మండలంలోని పలు గ్రామాల నుంచి 20 బస్సులు బయలుదేరుతున్నట్లు చెప్పారు.

మాడుగుల : విశాఖలో బుధవారం జరగనున్న ప్రధాని మోదీ బహిరంగ సభకు మాడుగుల మండలం నుంచి 25 ప్రత్యేక బస్సులు వేస్తున్నట్టు ఎంపీడీవో కొంకి అప్పారావు తెలిపారు. ఇప్పటికే జనసమీకరణపై వివిధ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించామన్నారు.ప్రధాని సభకు వెళ్లిన వారు తిరిగి చేరేంతవరకూ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశామని చెప్పారు. పెద్ద సంఖ్యలో తరలి రావాల్సిందిగా కోరారు.

రెజ్లింగ్ పోటీల్లో విజేతకు అభినందన



పతకం సాధించిన విద్యార్థినిని అభినందిస్తున్న దృశ్యం

చోడవరం, జనవరి7(ఆంధ్రజ్యోతి) : విజయవాడలో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి మహిళల రెజ్లింగ్ పోటీల్లో అనకాపల్లి జిల్లా నుంచి తలపడి ప్రథమ స్థానం సాధించిన స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థిని ఎస్.గాయత్రిని మంగళవారం ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు. కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న గాయత్రి చదువుతో పాటు క్రీడల్లో కూడా ముందంజలో ఉండడంపై ప్రిన్సిపాల్ ఆనందం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయి పోటీల్లో పతకం సాధించి కాలేజీకి, జిల్లాకు పేరుతేవడం అభినందనీయమన్నారు. ఎన్ఎస్ఎస్ పీవోలు మాల్యాద్రి, రత్నభారతి, పిచ్చమ్మ, వి అప్పలనాయుడు, అధ్యాపకులు సుధీర్, మల్లిబాబు, జ్యోతి పీడీ మూర్తి, తాతారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు బోనస్ పంపిణీ



పాడి రైతులకు చెక్కుఅందజేస్తున్న డైరెక్టర్ పవన్‌కుమార్

చోడవరం, జనవరి7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని లోని పాడి రైతులకు సంక్రాంతి బోనస్‌గా రూ.2.98 కోట్లు పంపిణీ చేస్తున్నట్టు విశాఖ డెయిరీ డైరెక్టర్ దాడి పవన్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఇక్కడి డెయిరీ యూనిట్ కార్యాలయంలో సంక్రాంతి బోనస్ పంపిణీ కార్యక్రమాన్ని పాల సంఘాల అధ్యక్షులతో కలిసి నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మజ్జి గౌరీశంకర్, డెయిరీ యూనిట్ మేనేజర్ రాము, పాల సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

కె.కోటపాడు సబ్ రిజిస్ట్రార్‌గా శకుంతల



రిజిస్ట్రార్‌కు స్వాగతం పలుకుతున్న సిబ్బంది

కె.కోటపాడు, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : కె.కోటపాడు సబ్ రిజిస్ట్రార్‌గా శకుంతల మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఈమె విశాఖపట్నంలో పనిచేస్తూ ఇక్కడకు బదిలీపై విచ్చేశారు. కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూముల రిజిస్ట్రేషన్లకు ముందు రైతులు వాటి వివరాలు, అవసరమైన ఇతర డాక్యుమెంట్లు సరిచూసుకుని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు.

'స్టీల్‌ప్లాంట్‌పై మోదీ స్పష్టమైన ప్రకటన చేయాలి'

చోడవరం, జనవరి7 (ఆంధ్రజ్యోతి) : విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయబోమని ప్రధానమంత్రి మోదీ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని వెంకన్నపాలెం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకుడు నాయుడు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌పై మోదీ స్పష్టమైన ప్రకటన చేసి ప్రైవేటీకరణ అనిశ్చితికి తెరదించాలన్నారు.

రోలుగుంట : మోదీ విశాఖ పర్యటన నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మండలంలోని అర్ల పంచాయతీ పిత్రిగెడ్డ నుంచి లోసింగి వరకు మూడు కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.గోవిందరావు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ, నక్కపల్లి బల్క్‌డ్రగ్ పరిశ్రమల పార్కు శంకుస్థాపన ఆపాలని డిమాండ్ చేశారు. నాయకులు కొండా తాంబేలి, వెంకట్రావు, గెమ్మిలి చిన్న తదితరులు పాల్గొన్నారు.

చీడికాడ, : తీరప్రాంత పరిధిలో బల్క్‌డ్రగ్ పార్కు ఏర్పాటు నిర్ణయాన్ని విరమించుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి రొంగలి దేముడు నాయుడు డిమాండ్ చేశారు. మంచాల గద బూరు జంక్షన్‌లో గిరిజనులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు కన్నబాబు, నాగరాజు, అప్పారావు, గంగరాజు, సన్నిబాబు, సీతమ్మ పాల్గొన్నారు.

మండల స్థాయి అధికారులు రాకుంటే భూ సమస్యలు పరిష్కారం ఎలా..?

- రెవెన్యూ సదస్సును వాయిదా వేయాలని జేపీ అగ్రహారం గ్రామస్థులు పట్టు
- చేసేది లేక వాయిదా వేసి ఆర్ఐ



సభను వాయిదా వేయాలని వినతి అందిస్తున్న గ్రామస్థులు

రోలుగుంట, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జేపీ అగ్రహారంలో మంగళవారం నిర్వహించ తలపెట్టిన రెవెన్యూ సదస్సును అధికారులు వాయిదా వేశారు. తొలుత షెడ్యూల్ ప్రకారం ఇక్కడ ప్రారంభమైంది. ఈ సదస్సుకు ఉన్నతాధికారులు కాకుండా కిందస్థాయి సిబ్బంది ఆర్ఐ, సర్వేయర్ హాజరు కావడంతో గ్రామస్థులు అభ్యంతరం తెలిపారు. ఇలా అయితే ఏళ్ల నుంచి ఉన్న తమ భూ సమస్యలకు పరిష్కారం ఎలా లభిస్తుందని ప్రశ్నించారు. మండలస్థాయి అధికారులు వస్తే పరిష్కారం జరుగుతుందని వివరించారు. సభను వాయిదా వేయాలని మాజీ సర్పంచ్ రొంగలి రమణ ఆధ్వర్యంలో రైతులు అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ వచ్చాకే సదస్సు నిర్వహించాలని అంతా పట్టుబట్టారు. దీంతో చేసేది లేక ఆర్ఐ రామమూర్తి, మండల సర్వేయర్ నాయుడు వెనుదిరిగారు.

సందడిగా తారుమారు సంత



తారుమారు సంతకు జోర (పలకరింపు) చేసుకుంటున్న బంధువులు

జి.మాడుగుల, జనవరి 7 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో మంగళవారం తారు సంత సందడిగా సాగింది. ఏటా సంక్రాంతి ముందు వారం మత్స్యరాస వెంకట రాజు ఘాట్ సమీపంలో ఈ సంత నిర్వ హించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సంతలో స్థానికుల బంధుమిత్రులు సైతం తమ విధిగా పాల్గొని జోర (నమస్కారం) చేసుకోవడం పూర్వ ఆ చారం. ఇక సంక్రాంతికి కావాల్సిన నిత్యావసరాలు, కొత్త దుస్తులు, వివిధ పంట పిండి పదార్థాలు కొను గోలు చేస్తారు. ప్రసిద్ధి చెందిన ఈ తారుమారు సం తకు మండల వాసులు కాకుండా ఒడిశా, మైదాన ప్రాంతాలకు చెందిన ప్రజలు భారీగా చేరుకున్నారు. దూరపు బంధువులు కలిసిన వేళ సంప్రదాయ మ డ్డికల్లు, జీలుగు కల్లు సేవిస్తారు. ఎలాంటి అవాంఛ నీయ ఘటనలకు జరగకుండా సంత నిర్వాహకులు, స్థానిక పోలీసులు చర్యలు చేపట్టారు.

'బాల్య వివాహాలతో అనేక అనర్థాలు'

సీలేరు, జనవరి 7 , (ఆంధ్రజ్యోతి) : చిన్న వయ స్సులో వివాహం చేసుకోవడం వల్ల పుట్టే పిల్లలు అనారోగ్యంతో చాలా బలహీనంగా ఉండడమే కా కుండా ప్రసవం సమయంలో తల్లీబిడ్డలకు ప్రాణా పాయం తలెత్తుతుందని మహిళా పోలీసు రేవతి అన్నారు.సీలేరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మంగ ళవారం బాల్య వివాహాలతో కలిగే అనర్థాలపై విద్యా ర్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆ మెమాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో తల్లిదం డ్రులు బాల్య వివాహాలను ప్రోత్సహిస్తూంటారని, వాటిని మనం చదువుకున్న విద్యావంతులుగా వా టిని వ్యతిరేకించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి. శంకరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి. శ్రీను, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

గిరిజన సంప్రదాయాలను పరిరక్షించాలి



ముగ్గుల పోటీల విజేతకు నగదును అందజేస్తున్న ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి ప్రసాద్

గూడెంకొత్తవీధి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని ధార్మిక సంస్థల సేవ ప్రతినిధి డీవీడీ ప్రసాద్ సూచించారు. మంగళవారం మండల కేం ద్రలో ధార్మిక సంస్థ సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ. 3వేలు, ద్వితీయ బహుమ తిగా రూ.2 వేలు, తృతీయ బహుమతిగా రూ.వెయ్యి నగదు అందజేశారు. నిరుపేద గిరిజన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దానధర్మ చారిటబుల్ ట్రస్టు సమన్వయకర్త కంటిపాటి గిరి బాబు, బీజేపీ నేత మచ్చల మంగతల్లి పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై దృష్టి

పెదబయలు, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంఈవో కొమ్ము కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం ఆయన సీకరి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోపి లక్ష్మీపేట, కప్పాడా గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను తనిఖీ నిర్వహించారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రాథమిక అభ్యసన ప్రక్రి యలను గుర్తించారు. తెలుగు, గణితం పై పట్టు సాధించేలా బోధించాలని ఉపాధ్యాయులకు సూచిం చారు. పాఠశాలలో చిన్నారులకు పాఠాలు బోధించా రు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ రీసోర్స్ పర్సన్ పి.మచ్చ రాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో హెచ్చరిక బోర్డుల ఏర్పాటు



సరియాపల్లిలో హెచ్చరికబోర్డులను ఏర్పాటుచేసిన రెవెన్యూశాఖ అధికారులు

అనంతగిరి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలం లోని భీంపోల్ పంచాయతీ సరియాపల్లి గ్రామంలో 66 సర్వే నంబర్‌లో 13.68 ఎకరాలను ప్రభుత్వ సీలింగ్ భూముల్లో బోర్డులను ఏర్పాటు చేశారు.ఈ భూముల్లో కొందరు యంత్రాలతో చదును చేస్తుం డడంపై అధికారులు అప్రమత్తమయ్యారు.. మంగళ వారం తహసీల్దార్ వీ.మాణిక్యం ఆ గ్రామానికి వెళ్లి, ప్రభుత్వ సీలింగ్ భూములుగా గుర్తించారు. ఆ క్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. ఎస్ఐ డీ.శ్రీనివాసరావు, ఆర్ఐ జగ్గయ్యమ్మ, పట్టాసీ శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

10న జాబ్‌మేళా

అరకులోయ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్ఐటీఐలో ఈ నెల 10 వ తేదీ శుక్రవారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి డాక్టర్ పి. రోహిణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళాలో అపోలో ఫార్మసీ, యాక్సిస్ బ్యాంకు, ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీలు పాల్గొంటాయన్నారు. జిల్లాకు చెందిన యువతీ, యువకులు పదో తరగతి, ఇంటర్, డిగ్రీ చదివిన వారు అర్హులని అన్నారు. వయసు 18నుంచి 30 మధ్య ఉండాలన్నారు. ఎంపికైన వారికి నెలకు వేతనం రూ. 10 వేల నుంచి రూ. 16 వేల వరకు ఉంటుందన్నారు. డబ్లూడబ్యూడబ్యూ.నైపు ణ్యం.ఏపి.జీవోవి.ఇన్‌లో దరఖాస్తు చేయాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్లు: 94910 57527, 9398 338105 నంబర్లను సం ప్రదించాలని కోరారు.

అభివృద్ధి పనులు మార్చిలోగా పూర్తి చేయండి

» అధికారులకు కలెక్టర్ దినేశ్‌కుమార్ ఆదేశం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్ కుమార్

పాడేరు, జనవరి 7(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనులను మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వ ర్యంలో చేపట్టిన రహదారులు, భవన నిర్మాణాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, సామాజిక భవనాలు, వెల్‌నెస్ సెంటర్లు, బర్త్ వెయిటింగ్ హాల్స్, గోకులం షెడ్ల పురోగతిపై మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మంజూరైన పనులను ఈనెలాఖరు లోగా ప్రారంభించాలని, ప్రగతిలో ఉన్న పనులు మార్చిలోగా పూర్తి చేయాలన్నారు. అరకులోయ డివిజన్ గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగం పరిధిలో 24 పనులకు ఒకటి మాత్రమే పూర్తయినట్టు, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. చింతూరు, రంపచోడవరం డివిజన్లలో ఆర్టికల్ 275లో మంజూరు చేసిన పనులు పూర్తి చేయాలని, ప నులు ప్రారం భిం చని కాంట్రాక్టులను రద్దు చేస్తామన్నారు. పాడేరు డివిజన్ పరిధిలో 66 పనులకు 48 పురోగతిలో ఉన్నాయని మిగిలిన వాటిని ప్రా రంభిం చాల న్నారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఈఈలు జి.డే విడ్‌రాజు, కె.వేణుగోపాల్, సీపీవో ఆర్‌కే పట్నాయక్, వర్చు వల్‌గా రంపచోడవరం, చింతూరు డివిజన్ల ఇంజనీర్లు పాల్గొన్నారు.

పీఎం జన్‌మన్ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

ప్రధాన మంత్రి జన్‌మన్ యోజన ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయా లని కలెక్టర్ దినేశ్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి గృహ ని ర్మాణాలు, డీఆర్‌డీఏ, నైపుణాభివృద్ధి, ఉపాధి హామీ పనులపై మంగళవా రం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. పీఎం జన్ మన్ పథకంలో జిల్లాకు 23,654 గృహాలను మంజూరైతే 17,382 గృహ నిర్మాణాలు ప్రారంభించారని, 6,273 గృహాలు ప్రారంభించాల్సి ఉం దన్నారు. ప్రతి రోజు 150 గృహాలు నిర్మాణాలను ప్రారంభించాలని కలెక్టర్ పేర్కొ నారు. బ్యాంకు లింకేజీ 47 శాతం మాత్రమే సాధించారని, అర్హత కలిగిన సం ఘాలకు లింకేజీ అందించాలని సూచించారు. స్త్రీ నిధి చెల్లింపుల్లో జా ప్యం చేస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి పథకంలో లేబర్ మొబలైజేషన్ పెంచాలన్నారు. చిన్న పిల్లల ఆధార్ అప్‌డేషన్ చే యాలని, ఎంపీడీవోలు స్థానికంగా అందుబాటులో ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈకార్యక్రమంలో పాడేరు, రంపచోడవరం ఐటీడీఏల పీవోలు వి.అభిషేక్, కె.సింహాచలం, భౌతికంగా గృహ నిర్మాణ శాఖ ఈఈ బి. బాబు, డీఆర్‌డీఏ పీడీ వి.మురళీ, డ్వామా పీడీ, విద్యాసాగర్, డీఎల్‌పీవో పీఎస్. కుమార్, జిల్లాలోని 22 మండలాల ఎంపీడీవోలు పాల్గొన్నారు.

హ్యూమన్ మెటా న్యూమో వైరస్‌పై ఆందోళన వద్దు

పాడేరురూరల్: హ్యూమన్ మెటా న్యూమో వైరస్ (హెచ్ఎంపీవీ)కు ఆం దోళన చెందాల్సిన అవసరంలేదని కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ అన్నారు.ఈ వైరస్‌పై వస్తున్న వదంతులను నమ్మవద్దని వివరించారు. శు క్రవారం ఆయన కలెక్టరేట్‌లో వైద్యాధికారులతో దీనిపై సామాజిక మాధ్యమాలలో వస్తున్న వదంతులపై చర్చించారు. హ్యూమన్ మెటా న్యూమో వైరస్‌పై చిన్నపిల్లలు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తగిన నివారణ పద్ధతులు అవలంభించాలన్నారు. ఇళ్లనుంచి బయటకు వెళ్లినపుడు తప్పని సరిగా మాస్క్ ధరించాలని సూచిం చారు. అన్ని పీహెచ్‌సీల్లో అ వసరమై న మాస్కులను పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. ప్రతీ ఒక్క రూ చేతులను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎం హె చ్‌వో షేక్.జమాల్‌బాషా, సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ విశ్వ మిత్ర, డీసీహెచ్ఎస్ కె.కృష్ణారావు, ఐసీడీఎస్ పీడీ సూర్యలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్లు పంపిణీ



ప్రత్యేక కిట్లు అందజేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

గూడెంకొత్తవీధి/ సీలేరు జనవరి 7 (ఆంధ్రజ్యోతి): జీకేవీధి మండ లంలో వరద బాధిత విద్యార్థులకు ప్రత్యేక కిట్లు పంపిణీ చేసినట్టు ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోటాను శ్రీనువాసులు తెలిపారు. మంగళవారం అధిక వర్షాలకు నష్టపోయిన చట్రాపల్లి, మాదిగమల్లు, నిమ్మచెట్టు, ధార కొండ గ్రామాలను ఏపీటీఎఫ్ నాయకులు సందర్శించారు. పాఠశాలల తాజా పరిస్థితిని పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు దుప్పటి, జంబు కాన, రాత సామగ్రి కలిగిన కిట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. ధనుంజయ్, మండల అధ్యక్ష, ప్రధా న కార్యదర్శిలు పెద్దబ్బాయి, దారబాబు, గౌరవ అధ్యక్షులు ముక్కలి కామే శ్వరరావు, జిల్లా కౌన్సెలర్ రెడ్డి వెంకటేశ్వర్లు, సభ్యులు పాల్గొన్నారు.

ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ డైరీ ఆవిష్కరణ



2025 డైరీ ఆవిష్కరిస్తున్న యూనియన్ ప్రతినిధులు

పాడేరు రూరల్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): పాడేరులోని వీఆర్ ఫంక్షన్ హాల్లో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ 327 (ఐఎన్‌టీ యూసీ)2025 డైరీని మంగళవారం ఘనంగా ఆవిష్కరించారు. ముందుగా ఐటీడీఏ ప్రాంగణంలోని అల్లూరి సీతారామరాజు, బీఆర్.అంబేడ్కర్ విగ్రహా లకు పూలమాలలు వేసి నిర్వహించారు. అనంతరం గిరిజన సంప్ర దాయాలతో ర్యాలీ చేపట్టారు. తర్వాత డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో సంఘ స్టేట్ జనరల్ సెక్రటరీ ఎంవీ రాఘవరెడ్డి, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌లు పీఎస్ఎస్. వెంకటేశ్వరరావు, బి.నాగేశ్వరరావు, బి.శివప్రసాద్, ఐఎన్‌టీయూసీ నేతలు మంత్రి రాజశేఖర్, చల్లంగి త్రిమూర్తులు కేటీ భా స్కరరావు, వి.వెంకటరమణ, ఆర్.ఈశ్వరరావు, కొండలరావు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖపై ప్రజాభిప్రాయ సేకరణ



కార్యక్రమంలో ఎస్ఈ ప్రసాద్ తదితరులు

పాడేరురూరల్, జన వరి7(ఆంధ్రజ్యోతి): ఆం ధ్ర ప్రదేశ్ విద్యుత్ ని యంత్రణ మండలి ఆ ధ్వర్యంలో 2025-26 ఆర్థి క సంవత్సరానికి వార్షిక ఆదాయ, రిటైల్ ధరలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణను పాడేరులోని ఏపీఈపీడీసీఎల్ సూపరింటెండెంట్ కార్యాలయంలో మంగళవారం ప్రారంభించినట్టు ఎస్ఈ జీఎన్. ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని 8, 10వ తేదీ లలోనూ ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రత్యక్ష హాజరు ద్వారా, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిస్కమ్‌ల టారీఫ్ ఫైలింగ్‌కు సంబం ధించిన సూచనలు, అభ్యంతరాలు అభిప్రాయాలను స్వీకరిస్తామన్నారు.

చింతపల్లి: గిరిజనులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య ప డాల్ కోరారు. మంగళవారం ఏపీఈఆర్‌సీ నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఆయన వర్చువల్‌గా పాల్గొని పలు అంశాలు దృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు, టారీఫ్ విధా నాన్ని రద్దు, విద్యుత్ చార్జీలను పెంచరాదన్నారు.

విద్యార్థులు రాణించాలి



విద్యార్థుల సమారాధనలో నృత్యం చేస్తున్న ఉపాధ్యాయినులు

చింతపల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): గిరిజన విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని పీజీ హెచ్ఎం జేపీ కొండలరావు అన్నారు. మంగళవారం స్థానిక బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులు వనభోజనాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యలో ప్రగతి సాధించాలన్నారు. అనంతరం విద్యార్థినులు, ఉపాధ్యాయులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. సహపంక్తి భోజనాలు చేశారు.కార్యక్రమంలో హెచ్‌డ బ్ల్యూవో నూకరత్నం పాల్గొన్నారు.

'రియల్ ఎస్టేట్ మాఫియా ఆగడాలు నిరోధించాలి'



దాడిలో గాయపడిన రమణను పరామర్శిస్తున్న గిరిజన సంఘం నేతలు

అరకులోయ / అనంతగిరి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ఏజెన్సీలో రియల్ ఎస్టేట్ మా ఫియా ఆగడాలను నిరోధించాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పొద్దు బాలదేవ్, అనం తగిరి జడ్పీటీసీ దీసరి గంగరాజు డిమాండ్ చేశారు. అనంతగిరి మండలంలోని భీంపోల్ పంచాయతీ సీపీఎం నాయకుడు జేష్ట రమణ భూ ఆక్రమాలపై ప్రశ్నిస్తే.. అల్లరిమూకలతో అతనిపై దాడులు చేయించడం సమంజసం కాదన్నారు. దాడులకు ప్రోత్సహించిన భూస్వా మి నగేశ్‌పై ఎస్టీ, ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనం తరం అరకులోయ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందు తున్న రమణను పలువురు సీపీఎం నాయకులు పరామర్శించి, ధైర్యం చెప్పారు.టోకూరు సర్పంచ్ మోస్య, సీపీఎం మండల నాయకులు కిల్లో జగ న్నాథం, కె.సహదేవ్, తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట; సీపీఎం నాయకుడిపై దాడి చేసిన అనంతగిరి మండలం బింపోలు పంచా యతీ సర్వపల్లి రెవెన్యూ పరిధిలోని గిరిజనేతర భూస్వామిపై ఎస్టీ ఎస్సీ అ ట్రాసిటీ కేసు నమోదు చేయాలని గిరిజన సంఘ నేత ఎస్. హైమావతి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఈ మేరకు ఆందోళన కార్య క్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి లక్ష్మణరావు, వైస్ ఎంపీపీ కొండలరావు టి. కృష్ణారావు, రామారావు, ఆనంద్, అప్పారావు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఆదివాసీ నేతపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

పాడేరు రూరల్: గిరిజన ప్రాంతంలో భూ మాఫియా నుంచి ఆదివాసీలకు రక్షణ కల్పించా లని సీపీఎం జిల్లా కార్యదర్శి పాచిపెంట అప్పల నర్స డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అనంతగిరి మండలంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలను అరికట్టాలని ఫిర్యాదు చేసిన గిరిజన సంఘం నాయకుడిపై అ క్కడి భూస్వాములు ఆయనపై దాడి చేయడాన్ని తా ము ఖండిస్తున్నట్టు తెలిపారు.

రెవెన్యూ సదస్సులతో భూ సమస్యల పరిష్కారం



ఆడాకుల రెవెన్యూ సదస్సులో వినతులు స్వీకరిస్తున్న అధికారులు



వంతాడపల్లిలో వినతులు స్వీకరిస్తున్న డీటీ పోలురాజు

కొయ్యూరు, జనవరి 7(ఆంధ్రజ్యోతి) రెవెన్యూ సంబంధిత సమస్యలు పరిష్కరించుకునే దిశగా ప్రభుత్వం నిర్దేశించి అమలు జరుగుతున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగపరుచుకోవాలని తహసీల్దారు ప్రసాద్ కోరారు. మంగళవారం ఆడాకుల పంచాయతీలో సర్పంచ్ అధ్యక్షతన రెవె న్యూ సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా భూ సంబంధ సమస్య లపై 250 వినతులు స్వీకరించారు. వీటిలో అధికంగా వెబ్ ల్యాండ్‌కు సంబందించి రాగా మ్యూటేషన్‌లుకు గానూ 3 ఎఫ్‌లైన్‌కు సంబంధించి 7 ఆర్‌వోఎఫ్ఆర్ పట్టాలకు 40 తదితర వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమం లో డీటి కుమార స్వామి రీ సర్వే డీటీ అప్పన్న, సర్వేయర్, విఆర్‌వో, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: మండలంలోని కోర్రా పంచాయతీ గొందివలసలో రెవెన్యూ సదస్సును అధికారులు నిర్వహించారు. గిరిరైతులనుంచి అర్జీలను ఆర్ఐ టీపీఎం రాజుస్వీకరించారు.

పాడేరురూరల్: రెవెన్యూ సదస్సులను ప్రజల సద్వినియోగం చేసుకో వాలని డిప్యూటీ తహసీల్దార్ పి.పోలురాజు కోరారు. మండలంలోని వంతా డపల్లి, కుజ్జెలి పంచాయతీ కేంద్రాల్లో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. మ్యుటేషన్‌లు, భూ సరిహద్దు సమస్యలు, భూ తగాదాలపై రెండు పంచాయతీల్లో 265 మంది నుంచి ఫిర్యాదులు అం దాయన్నారు. వంతాడపల్లిలో 134, కుజ్జెలిలో 131 మంది నుంచి ఫిర్యాదులు అం దాయన్నారు. జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు మాట్లాడారు. ఎలక్షన్ డీటీ కె.లక్ష్మణమూర్తి, ఆర్ఐ కూడా భాస్కరరావు, సర్వేయర్ వి.భీమయ్య, వీఆర్‌వోలు వెచ్చంగి రామ జోగారావు, పి.పద్మావతి, పోలీసు సిబ్బంది, సచివాలయ సిబ్బంది, బాకూరు బాలరాజు పాల్గొన్నారు.

కొయ్యూరు: రీ సర్వే తో భూ సంబంధిత రికార్డులు హద్దులు, కొలత లు పదిల పడతాయని రీ సర్వే డీటీ అప్పన్న అన్నారు. మంగళవారం శర భన్నపాలెం పంచాయతీ నిమ్మగెడ్డలో రీ సర్వేపై అవగాహన కల్పించారు.

పెదబయలు: మండలంలో గుర్తించిన గ్రామాల్లో భూములను రీ సర్వే చేయించుకోవాలని స్థానిక తహసీల్దార్ జి.రంగారావు,రీ సర్వే ఉప తహసీ ల్దార్ ఎస్.రమణ తెలిపారు.మంగళవారం పెదకోడపల్లి పంచాయతీ పొయి పల్లి గ్రామంలో సర్పంచ్ బి.చిట్టిబాబు ఆధ్వర్యంలో గ్రామస్తులతో భూ రీ సర్వేపై అవగాహన ర్యాలీ చేపట్టారు. మండల సర్వేయర్ సత్యనారాయణ, వీఆర్‌వో నవీన్,గ్రామ సర్వేయర్ మన్మోహన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

అరకులోయ రిక్వెస్ట్ స్టేజ్ వద్ద రైళ్లు ఆపాలి



అరకు ఎంపీ తనూజారాణికి వినతిపత్రం అందిస్తున్న అరకులోయ వాసులు

పాడేరురూరల్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): అరకులోయ రైల్వే రిక్వెస్ట్ స్టేజ్ వద్ద పాసింజరు రైళ్లను ఆపాలని కలెక్టరేట్‌లో కలెక్టర్ ఏఎస్ దినేశ్ కుమార్, అరకు ఎంపీ జి.తనూజారాణికి ఆమె స్వగృహంలో అరకులోయ పట్టణ వాసులు, ఆటోకార్మికులు మంగళవారం వినతిపత్రాలందించారు. రైల్వే రిక్వెస్ స్టాప్‌పై ఆధారపడి వందలాది మంది ఆటో కార్మికులు జీవిస్తున్నామని ఆ వినతిలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఎండపల్లి వలస రైల్వే స్టేషన్ వరకు ప్రయాణించి తిరిగి అరకులోయ రావడానికి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అరకులోయలోనే ప్రభుత్వ కా ర్యాలయాలు, ఆసుపత్రులు, రిసార్ట్స్, పర్యాటక ప్రాంతాలు ఉన్నందున రైల్వే రికెస్టు స్టేజ్ వద్ద రైళ్లను నిలుపు చేయాలని వారు కోరారు. ఈ విషయంపై కలెక్టర్ విశాఖపట్నం రైల్వే డివిజనల్ మేనేజర్‌తో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ కార్మికులు రమేష్, చిన్న, ఎల్లారావు, బాషా, వసంత్, కృష్ణరాజు, శ్రీను, శంకర్, రామన్న తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ప్రాంతం అరుదైన పంటల సాగుకి అనుకూలం

» విశాఖపట్నం ఆత్మ పీడీ ఆశాదేవి



విద్యార్థికి సర్టిఫికెట్ ఇస్తున్న పీడీ ఆశాదేవి, ఏడీఆర్ డాక్టర్ అప్పలస్వామి

చింతపల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): గిరిజన ప్రాంతం... ఉద్యాన, అరుదైన, ఇతర పంటలసాగుకి అంత్యంత అనుకూలమని విశాఖపట్నం వ్యవసాయ సాంకేతిక యాజ మాన్య సంస్థ (ఆత్మ) ప్రాజెక్టు డైరెక్టర్ ఎం. ఆశాదేవి అన్నారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో సహ పరిశోధన సంచాలకులు (ఏడీఆర్) డాక్టర్ ఆళ్ల అప్పల స్వామి పర్యవేక్షణలో యువ రైతులు, విద్యార్థులకు సేంద్రియ సాగుపై ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం జరిగింది. మంగళవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఆశాదేవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విభిన్న అంశాలతో కూడిన ఏజెన్సీ భూముల్లో దేశ, విదేశీ పంటలు పండుతాయని శాస్త్రవేత్తలు పరిశోధనలద్వారా నిరూపించార న్నారు. గిరిజన రైతులు కాఫీ, మిరియాలు, పసుపు, అల్లం, వరి, వలిసెలు, రాజ్‌మా తోపాటూ తాజాగా స్ట్రాబెర్రీ, లిచి, అవకాడో పంటలు పండిస్తున్నారన్నారు. అయితే, సేంద్రియ పద్ధతిలో పంటలు ఉత్పత్తి చేస్తున్నా, మార్కెటింగ్ చేసుకోలేకపోతున్నారన్నా రు.ఆర్గానిక్ ధ్రువీకరణ పత్రం పొందితే అధిక ధర పొందవచ్చునన్నారు. మాజీ విశ్వ విద్యాలయం బోర్డు సభ్యుడు దేవుళ్లు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో గుళిరాగి సా గులో అత్యధికంగా 22 క్వింటాళ్ల దిగుబడి సాధించామన్నారు. అనంతరం విద్యార్థులకు ఆత్మ పీడీ ధ్రువపత్రాలందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఆర్ ఆళ్ల అప్పలస్వామి, సీని యర్ శాస్త్రవేత్త డాక్టర్ బాల హుస్సేన్ రెడ్డి, ఆర్‌వీనగర్ కేంద్ర కాఫీ పరిశోధన స్థానం డీడీ డాక్టర్ రజిబ్ పాటి, ఉద్యాన పరిశోధన స్థానం అధిపతి చెట్టి బిందు పాల్గొన్నారు.

విస్తృతంగా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు



పాఠశాలలో సభ్యత్వాలు నమోదు చేస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు

పెదబయలు, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అల్లూరి జిల్లా శాఖ బృందం కలెక్టర్ ఆదేశాఆల మేరకు మంగళవారం మండలంలో పర్యటించింది. విస్తృతంగా సభ్యత్వ నమోదు చేపట్టారు. సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ ఎస్.గంగరాజు స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర- 1, 2 పాఠశాలలు, జడ్పీ. బాలికల-1, కేజీబీవీ పాఠశాలల్లో ఉపాధ్యాయ, అధ్యాపకులతో సమావేశమై రెడ్‌క్రాస్ సొసైటీ అం దిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. పలువురికి సభ్యత్వ నమోదు చేశారు. విద్యా ర్థులతో మాట్లాడారు. సమాజ పోకడలపై అవగాహన కల్పించి, భవిష్యత్తు కార్యచరణ, ఆరోగ్యసూత్రాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి వి.సూర్యారావు, స భ్యులు టి. పసాద్ నాయుడు, కో ఆర్డినేటర్ వి.లోహిదాస్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పెసా ఎన్నికలు



దారెలలో ఎన్నికైన వారికి ధ్రువీకరణ పత్రం అందిస్తున్న తాహసీల్దార్ నర్సమ్మ

పాడేరురూరల్, జనవరి 7(ఆంధ్రజ్యోతి): మండలంలో మంగళవారం మూడు చోట్ల నిర్వహించిన పెసా కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగి సినట్టు ఎంపీడీవో ఎస్.డేవిడ్ రాజు తెలిపారు. కిండంగి పం చాయతీ సేరుబయలు గ్రామం లో సర్పంచ్ కూడా శ్రీలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన గ్రామస భలో ఉపాధ్యక్షుడిగా శరభ యు వరాజు, కార్యదర్శిగా సీసాల భూ పాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, డుంబేరు విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు. ఇరడాపల్లి పంచా యతీ ఈ.కొత్తూరులో ఉపాధ్యక్షుడిగా బోయిన విజయకుమార్, కార్యదర్శిగా ముదిలి సత్యనారాయణ, వై.సొలములలో ఉపాధ్యక్షుడిగా వంతాల ధర్మారావు, కార్యదర్శిగా కొర్రా నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఆయన చెప్పారు.

హుకుంపేటలో..

హుకుంపేట; పెసా ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్టు ఈవోపీఆర్‌డీ ఎం. అప్పల రాజు తెలిపారు . మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని 33 పంచాయతీలకు గాను 125 స్థానాల్లో ఎన్నికలు జరిపినట్ట చెప్పారు. ఈ కమిటీల ఉపాధ్యక్ష, కార్యదర్శులను ఆయా గ్రామాల ప్రజలు ఎన్నుకున్నారన్నారు. 80 శాతం ఏక గ్రీవం కాగా, 20 శాతం ఎన్నికలు జరిగినట్టు చెప్పారు.

ముంచంగిపుట్టులో..

ముంచంగిపుట్టు: మండలంలోనిదారెల, కించాయిపుట్టులో మంగళవారంపెసా ఎ న్నికలు జరిగాయి.ఉపాధ్యక్షుడు, కార్యదర్శులకు తహసీల్దార్ నర్సమ్మ, ఎంపీడీవో సాయి హర్ష ధ్రువపత్రాలందించారు. అలాగే మండలంలో 23 పంచాయతీలోని 79 స్థానాల్లో నిర్వహించిన ఎన్నికల్లో 67 స్థానాల్లో ఉపాధ్యక్షులు ఏకగ్రీవం కాగా 12 చోట్ల ఎన్నికలు జరిగాయి. 64 చోట్ల కార్యదర్శులు ఏకగ్రీవంకాగా. 15 చోట్ల ఎన్నికలు జరిగాయి.

స్టడీ మెటీరియల్ వితరణ

ముంచంగిపుట్టు, జనవరి 7(ఆంధ్రజ్యోతి): మండలంలో జర్రెల పంచాయతీ కేంద్రం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని 32 మంది గిరిజన విద్యార్థులకు మంగళవారం సర్పంచ్ భాగ్యవతి, సురేశ్ దంపతులు సొంత ఖర్చుతో సమకూర్చిన స్టడీ మెటీరియ ల్‌ను వితరణగా అందించారు. ఉపాధ్యాయులు బోడ్‌రాజు, గణపతి, వలంటీర్ సిద్ధేశ్వర రావు, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

కిలగాడలో 76 మందికి వైద్య సేవలు

ముంచంగిపుట్టు, జనవరి 7(ఆంధ్రజ్యోతి): మండలంలో కిలగాడ పంచాయతీ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరంలో 76 మంది రోగులకు వైద్య సేవలను అందించారు. ప్రస్తుత చలి కాలంలో ఆ రోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారిణి శిరీష, వైద్య సిబ్బంది మహేశ్వరి, అశోక్, రోషిణి, మత్స్యకొండమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు

కూటమి కృషితోనే గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు

▸▸ మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు

తుమ్మపాల, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం కృషి ఫలితంగానే అనకాపల్లి జిల్లాలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు శంకుస్థాపన జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు పేర్కొన్నారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాకు ఈ ప్రాజెక్టు రావడం ఆనందదాయకమన్నారు. అచ్యుతాపురం సెజ్‌లో ఈఎస్ఐ హాస్పటల్, మూడు కేంద్రీయ విద్యాలయాలు మంజూరు కావడం కూటమి నాయకుల పోరాట ఫలితమేనన్నారు. నక్కపల్లి మండలం రాజయ్యపేట వద్ద 2685 ఎకరాల్లో ఆర్సిలర్ జపాన్ సంస్థ నిపన్ సహకారంతో ఉక్కు కర్మాగారం రాబోతుందని, దీనివల్ల 50 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయని చెప్పారు. పూడిమడక వద్ద గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటుతో వేల ఉద్యోగాలు యువతకు రాబోతున్నట్టు చెప్పారు. భవిష్యత్తులో కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందడం ఖాయమన్నారు. ప్రధానమంత్రి మోదీ విశాఖ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఇందుకోసం అనకాపల్లి టీడీపీ పార్లమెంట్ కార్యాలయం నుంచి 300 బస్సుల్లో పార్టీ శ్రేణులు తరలివెళ్లడానికి సర్వం సిద్ధం చేసినట్టు ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు కుప్పిలి జగన్, వేదుల సూర్యప్రభ, బోడి వెంకటరావు, వేగి వెంకటరావు, సాలాపు నాయుడు, భర్నికాన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ సభను జయప్రదం చేయాలి

▸▸ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్



మాట్లాడుతున్న రత్నాకర్

అనకాపల్లి టౌన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం ఏయూ ఇంజినీరింగ్ గ్రౌండ్‌లో బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో జరిగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ పిలుపునిచ్చారు. తన కార్యాలయంలో మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. జిల్లాలోని వేల కోట్ల రూపాయలతో నిర్మించే వివిధ అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టనున్నారన్నారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న విశాఖ రైల్వేజోన్ కల సాకారం చేసుకునే సమయం ఆసన్నమైందన్నారు. ఇందుకు కూడా ప్రధాని శంకుస్థాపన చేయనున్నారన్నారు. అనకాపల్లి జిల్లాలో ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టులకు ప్రధాని శ్రీకారం చుట్టనుండడం, దీనిని విజయవంతం చేయాల్సిన బాధ్యత జిల్లా ప్రజలపై ఉందన్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా ప్రజలంతా బస్సుల్లో వీలైనంత మేరకు త్వరగా సభకు చేరుకోవాలని కోరారు.

ప్రధాని సభకు 28 ప్రత్యేక బస్సులు

▸▸ మునిసిపల్ జోనల్ కమిషనర్ బీవీ రమణ



ఆర్పీలతో మాట్లాడుతున్న జోనల్ కమిషనర్ రమణ

అనకాపల్లి టౌన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): విశాఖనగరంలో బుధవారం జరిగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కార్యక్రమానికి అనకాపల్లి జోన్ నుంచి 28 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినటు జీవీఎంసీ జోనల్ కమిషనర్ బీవీ రమణ చెప్పారు. మంగళవారం తన కార్యాలయంలో డ్వాక్రా, ఆర్పీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో జోన్ ప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. ఏపీడీ వై.సంతోశ్‌కుమార్ మాట్లాడుతూ ప్రధాని సభకు వేసిన 28 ప్రత్యేక బస్సులను వార్డుల వారీగా డ్వాక్రా మహిళలకు, ఆర్పీలకు అందుబాటులో ఉంచినట్టు చెప్పారు. వాటి ద్వారా ఆయా వార్డుల్లోని ప్రజలను ప్రధాని కార్యక్రమానికి తీసుకురావడానికి కృషి చేయాలని ఆయన సూచించారు.

'సీపీఎం నేతల గృహ నిర్బంధం అన్యాయం'



సీపీఎం నాయకులను నిర్బంధించిన పోలీసులు

కశింకోట, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన కశింకోటకు చెందిన సీపీఎం నాయకులను ప్రభుత్వం గృహ నిర్బంధం చేయడం అన్యాయమని సీపీఎం నాయకులు దాకారపు శ్రీనివాసరావు, డీడీ.వరలక్ష్మి అన్నారు. ఇళ్లకు పోలీసులను పంపించి గృహ నిర్బంధం చేయడం పాలకులకు పాలనపై అనుమానం కలిగినట్లేనని తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంటుకు గనులు కేటాయించకుండా నక్కపల్లి వద్ద ప్రైవేట్ కార్పొరేట్ శక్తులైన మిట్టల్‌కంపెనీని ఏర్పాటు చేయడం సరికాదని ఆయన పేర్కొన్నారు.

కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి

తుమ్మపాల, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): కార్మికుల సంక్షేమ బోర్డును తక్షణమే పునరుద్ధరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి కోన లక్ష్మణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వం 2019 నవంబరులో క్లెయిమ్‌ల చెల్లింపులను నిలిపివేస్తూ ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. దీంతో రాష్ట్రంలో 42 వేల క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ బోర్డు పునరుద్ధరణపై హామీ ఇచ్చి అధికారం చేపట్టాక పరిశీలిస్తామని చెప్పడం దారుణమన్నారు. వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలని కూటమి, ప్రభుత్వం సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే దారి మళ్లించిన నిధులను జమ చేయాలని కోరారు.

కబడ్డీ పోటీల్లో 'దాడి' విద్యార్థుల ప్రతిభ

అనకాపల్లి టౌన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): విశాఖ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన ఇంటర్, పాలిటెక్నిక్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో దాడి పాలిటెక్నిక్ కళాశాల బృందం ద్వితీయస్థానం దక్కించుకుందని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బీసీహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థుల విజయంపై కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, ప్రిన్సిపాల్ ఆర్.వైకుంఠరావు, వైస్ ప్రిన్సిపాల్ జె.గణేశ్ ప్రసాద్‌రెడ్డి, డీన్ కె.కృష్ణనాగు హర్షం వ్యక్తం చేశారు.



కబడ్డీ పోటీల విజేత జట్టుతో సంస్థ ప్రతినిధులు

ప్రధాని మోదీకి ఘనంగా స్వాగతం పలకాలి

నేడు రూ.2 లక్షల కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు



అధికారులు, కూటమి నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న పుల్లారావు

సబ్బవరం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం రానున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కూటమి నేతలు కనీవిని ఎరగని రీతిలో ఘన స్వాగతం పలకాలని చిలకలూరిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు సూచించారు. ప్రధాని బహిరంగ సభ ఏర్పాట్లకు పరిశీలకులుగా వచ్చిన ఆయన మండలంలోని ఇరువాడ జీఎస్ కన్వెన్షన్ హాలులో మంగళవారం అధికారుల, కూటమి నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. బుధవారం ప్రధానమంత్రి ఈ ప్రాంత అభివృద్ధి కోసం రూ.2 లక్షల కోట్ల నిధులతో పలు కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తారన్నారు. మన ప్రాంత అభివృద్ధికి ఇతోధికంగా నిధులు ఇస్తున్నందున పీఎంకు ఘన స్వాగతం పలకడం ద్వారా గౌరవాన్ని చాటుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో విశాఖలో జరుగుతున్న మొదటి బహిరంగ సభతో మ ప్రభుత్వం ఎంత పటిష్టంగా ఉదో చాటిచెప్పాలన్నారు. సభ విజయవంతమైతే కనీవిని ఎరగని రీతిలో రాష్ట్రానికి నిధులు వస్తాయన్నారు. అందుకే ప్రభుత్వం ఈ పర్యటనను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని చెప్పారు. పాలన గాడిలో పడాలంటే ప్రధాని సహకారం ఎంతైనా అవసరమన్నారు. ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు మాట్లాడుతూ పెందుర్తి నియోజకవర్గం నుంచి 35 వేల మందిని తీసుకు వెళ్లాలని లక్ష్యంగా నిర్ణయించామన్నారు. కూటమి నేతల తరపున వస్తున్న కార్యకర్తలంతా రోడ్డుషోలో పాల్గొనాలని సూచించారు. అధికారులు, నాయకులు సమన్వయంతో పని చేసి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఏపీ ఆయిల్ ఫెడ్ చైర్మన్ గండి బాబ్జీ మాట్లాడుతూ ప్రతీ బస్సుకు ఒక నాయకుడు పర్యవేక్షణగా ఉండి సభకు వస్తున్న వారికి ఆహారం, టిఫిన్, తాగునీరు అందేలా చూసుకోవాలని సూచించారు. ఎంత జాగ్రత్తగా తీసుకెళ్తామో అంతే జాగ్రత్తగా ఇళ్ల వద్ద దించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి కె.మనోరమ, తహసీల్దార్ బి.చిన్నికృష్ణ, ఎంపీడీవో పి.పద్మజ, పెందుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి గొర్లి రామానాయుడు, కూటమి నాయకులు పంచకర్ల వెంకటేశ్వరరావు, కర్రి కనకరాజు, కార్యకర్తలు, పలు శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు అన్ని రకాల సేవలు

సమగ్ర శిక్ష అడిషన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జయప్రకాశ్



దివ్యాంగులతో మాట్లాడుతున్న సమగ్రశిక్ష ఏపీసీ జయప్రకాశ్

పరవాడ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగ విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం అన్ని రకాల సేవలు అందిస్తున్నదని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ (ఏపీసీ) జయప్రకాశ్ తెలిపారు. పరవాడ మండల పరిషత్ కూడలి సమీపంలోని భవిత కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. కేంద్రంలో విద్య అభిస్తున్న దివ్యాంగ విద్యార్థులతో ముచ్చటించారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. దివ్యాంగ విద్యార్థులకు అలెవెన్స్, ఉపకరణాలు ఉచితంగా అందిస్తున్నామన్నారు. దివ్యాంగుల శారీరక, మానసిక వికాశానికి భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని, వీటిని వినియోగించకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్రశిక్ష సమన్వయకర్త శకుంతల, ప్రత్యేక ఉపాధ్యాయుడు మహలక్ష్మినాయుడు, భవిత కేంద్రం ఉపాధ్యాయులు కుమార్, శ్రీనివాస్, ఫిజియోథెరిపిస్ట్ కిరణ్, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

యంత్రాలను విరివిగా వినియోగించండి

▸▸ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు రామారావు



రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ రామారావు

కశింకోట, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): రైతులు వ్యవసాయంలో సాంకేతిక యంత్రాలను విరివిగా వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు రామారావు పిలుపునిచ్చారు. మండలంలోని జట్టపురెడ్డితుని, నర్సింగబిల్లి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు వ్యవసాయం చేయకపోతే తినడానికి తిండి దొరకని పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రైతులు నూతన వ్యవసాయ పద్ధతులను అవలంభించాలని సూచించారు. రైతుల కష్టాలు తెలుసుకొని, వారికి అనువైన సాంకేతిక పరిజ్ఞానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నాయని చెప్పారు. ముందుగా ఆయా గ్రామాల్లో రైతులతో కలిసి వరి, చెరకు పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏవో స్వప్న, వీఏఏలు పుష్ప, కె.రామకృష్ణాజీ, కృష్ణ, రాముడు, రమేష్ పాల్గొన్నారు.

పాడి రైతులకు పండగ బోనస్ పంపిణీ

సబ్బవరం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇరువాడ పరిధిలో పాడి రైతులకు సంక్రాంతి పండగ బోనస్ నగదును మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విశాఖ డెయిరీ డైరెక్టర్ శరగడం శంకరరావు, యూనిట్ మేనేజర్ ఏఆర్.ప్రభాకర్ చేతులు మీదగా 104 పాల కేంద్రాల్లో పాలు పోస్తున్న రైతులకు జంబో చెక్కును అందించారు. అదే విధంగా పాడి పశువుల బీమా పరిహారపు సొమ్ము రూ.5.15 లక్షలు, పాడి రైతుల బీమా పరిహారం సొమ్ము రూ.2.25 లక్షలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ పాడి రైతుల సంక్షేమానికి డెయిరీ కృషి చేస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలు సొసైటీల పీఎస్‌లు, అధ్యక్షులు, పాడి రైతులు పాల్గొన్నారు.

వంతెనల పరిరక్షణపై దృష్టిసారించాలి

కొత్తూరు, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): వంతెనల పరిరక్షణపై ప్రజా ప్రతినిధులు దృష్టిసారించాలని బహుజన్ సమాజ్ పార్టీ అనకాపల్లి ఇన్‌చార్జి సూదికొండ మాణిక్యాలరావు డిమాండ్ చేశారు. మండలంలోని కొత్తూరు పంచాయతీలో శారదానదిపై వంతెనను మంగళవారం పరిశీలించారు. వంతెన గోతులతో ఉండడం వల్ల తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. రోడ్డుకు ఇరువైపులా ఇసుక పేరుకుపోవడం వల్ల వర్షం నీరు కిందకు పోకుండా వంతెనపై నిల్వ ఉండిపోవడంతో నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందని చెప్పారు. వంతెనపై గోతులను తక్షణమే పూడ్చివేసి ప్రయాణికులు, వాహన చోదకులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ డివిజనల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వనమాల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

10న పూర్వ విద్యార్థుల సమావేశం

కొత్తూరు, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ఏఎంఏఎల్ కళాశాల ఎదురుగా ఉన్న పూర్వ విద్యార్థుల సంఘ కార్యాలయంలో ఈ నెల 10న సమావేశం నిర్వహించనున్నామని సంఘ అధ్యక్షుడు బొడ్డేడ అప్పారావు, కార్యదర్శి పెనుమత్స కృష్ణంరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘ కార్యకలాపాలు, కళాశాల అభివృద్ధికి చేపట్టే కార్యక్రమాలు, దాతల సహకారం, కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చిస్తామని, పూర్వ విద్యార్థులంతా హాజరుకావాలని కోరారు.

స్కీమ్ వర్కర్ల వేతనాలు పెంచాలని వినతి



ఏవోకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

అనకాపల్లి టౌన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): స్కీమ్ వర్కర్ల వేతనాలను పెంచాలని ఏపీ స్కీమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆర్డీవో కార్యాలయ ఏవో సుధాకర్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో స్కీమ్ వర్కర్లు కీలకంగా పనిచేస్తున్నారన్నారు. అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల వేతనాల పెంపుదలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు వి.శేఖర్, కేఎం.నాయుడు పాల్గొన్నారు.

గురుకుల విద్యాలయానికి ఫ్యాన్ల వితరణ



ఫ్యాన్లు వితరణగా అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

సబ్బవరం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక గురుకుల విద్యాలయంలో చదువుకున్న దేవరాపల్లికి చెందిన పూర్వ విద్యార్థులు పది ఫ్యాన్లు వితరణంగా అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్.రామకృష్ణ వారిని అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టి గురుకులానికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థులు ఆర్.శ్రీనాథ్, ఎన్.శ్రీను, సీహెచ్ నాయుడు, అనిల్, కోటేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదుకుని గ్రామం, తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని పిల్లలకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంబాబు, చిరంజీవి, ప్రభాకరరావు, రఘురామునాయుడు, సాయిరాం, మోహన్‌రావు, సింహచలంనాయుడు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్‌పై కేంద్ర వైఖరి వెల్లడించాలి

▸▸ బైపాస్‌లో సీపీఎం నాయకుల ధర్నా



బైపాస్ రోడ్డులో ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

అనకాపల్లి టౌన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కేంద్రం ప్రభుత్వం స్పష్టమైన వైఖరి వెల్లడించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నాయకులు బైపాస్ రోడ్డులో మంగళవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దేశ ప్రధాని నరేంద్రమోదీతో విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించడం లేదని ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. విశాఖ, చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ పేరుతో సేకరించిన భూములకు పరిహారం, ప్యాకేజీని పూర్తిస్థాయిలో ఇవ్వకుండా భారీగా పోలీసులను మోహరించి బల్క్ డ్రగ్ కోసం భూముల్లో ఉన్న చెట్లను తొలగించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఆర్.శంకరరావు, వీవీ.శ్రీనివాసరావు, బి.ఉమామహేశ్వరరావు, నాగిరెడ్డి సత్యనారాయణ, పి.చలపతి తదితరులు పాల్గొన్నారు.

పరవాడలో రాస్తారోకో...

పరవాడ: ప్రధాని మోదీ బుధవారం నిర్వహించే విశాఖ పర్యటనలో స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ సినిమాహాల్ జంక్షన్‌లో మంగళవారం సీపీఎం నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నేత వీవీ.రమణ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై మోదీ మాట్లాడకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విశాఖ ఉక్కుకు సొంత గనులు కేటాయించాలన్నారు. అచ్యుతాపురంలో ఏర్పాటు చేయనున్న గ్రీన్ ఎనర్జీ ఎన్టీపీసీలో మత్స్యకారులు, నిర్వాసితులకు 75 శాతం ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి.అప్పారావు, కొప్పాక దేముడు, కె.నాయుడు, బి.లచ్చిబాబు, జి.శ్రీను పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ..

స్టేషన్ రోడ్డు విస్తరణకు చర్యలు

-బీవీ రమణ, జోనల్ కమిషనర్, అనకాపల్లి



▸▸ జీవీఎంసీ కార్యాలయ ఆవరణలో చెత్త తరలింపునకు స్థల పరిశీలన

▸▸ దోమల నివారణకు పట్టణంలో రోజూ ఫాగింగ్

▸▸ పూర్తి స్థాయి పరిశుభ్రతకు కార్యాచరణ ప్రణాళిక

ప్రశ్న: జోనల్ కార్యాలయ ఆవరణలోని చెత్తను తొలగించేది ఎప్పుడు...?

జవాబు: జీవీఎంసీ అనకాపల్లి జోనల్ కార్యాలయంలో తాత్కాలికంగా వేస్తున్న చెత్తను వేరొక చోటకు మార్చు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ భూములను పరిశీలించి ఓ నిర్ణయానికి రావాల్సి ఉంది. అనకాపల్లిలో ఉత్పత్తి అయ్యే చెత్తను అక్కడ వేసి వెను వెంటనే భారీ వాహనాల ద్వారా విశాఖలోని కాపులుప్పాడ డంపింగ్ యార్డుకు తరలించేందుకు చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: స్టేషన్ రోడ్డు విస్తరణ పూర్తయ్యేదెప్పుడు....?

జవాబు: స్టేషన్ రోడ్డు విస్తరణ పనులు త్వరలో ప్రారంభం కానుంది. విస్తరణలో భాగంగా స్థలాలు కోల్పోయిన వారికి టీడీఆర్‌లు ఇవ్వాల్సి ఉంది. అవి త్వరలోనే అందుబాటులోకి రానున్నాయి. బాధితులకు టీడీఆర్‌లు ఇచ్చిన వెంటనే డ్రైన్, రహదారి నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: దోమల నివారణకు తీసుకునే చర్యలేమిటి...?

జవాబు: దోమల నివారణకు ఇప్పటి వరకు మలేరియా విభాగం వారితో ఫాగింగ్ చేయించేవారం. కాలువల్లో ఉన్న చెత్తను ఎప్పటికప్పుడు తొగించి పరిశుభ్రంగా తీర్చిదిద్దేలా శానిటేషన్ విభాగం అధికారులకు సూచించాం. రోజూ ఫాగింగ్ చేయిస్తున్నాం. దీనివల్ల దోమలు కొంత తగ్గుముఖం పడతాయి.

ప్రశ్న: పట్టణంలో శానిటేషన్ మెరుగుకు తీసుకునే చర్యలేమిటి....?

జవాబు: పట్టణం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటాం. ఎప్పటికప్పుడు పట్టణంలో ఉత్పత్తి అయ్యే చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించేలా శానిటేషన్ విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేశాం. పూర్తిస్థాయిలో పట్టణమంతా పరిశుభ్రంగా ఉండేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఇందుకు అవసరమయ్యే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించాం.

-అనకాపల్లి టౌన్

10న ఆర్చరీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

పరవాడ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల జూనియర్ ఆర్చరీ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనేందుకు ఈ నెల 10న క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్టు ఉమ్మడి విశాఖ జిల్లా ఆర్చరీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.నిశాంత్ తెలిపారు. పి.బోనంగి సాంస్కృతి గ్లోబల్ స్కూల్‌కు చెందిన ఆర్చరీ ప్రాంగణంలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రికర్వ్, కాంపౌండ్, ఇండియన్ రౌండ్ విభాగాల్లో పోటీలు జరుగుతాయన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఆ రోజు ఉదయం తొమ్మిది గంటలకు పాస్‌పోర్టు సైజ్ ఫొటో, ఆధార్‌కార్డు, జనన ధ్రువపత్రం తీసుకురావాలని ఆయన సూచించారు.

ఏజెన్సీ ఉపాధ్యాయులను మైదాన ప్రాంతానికి బదిలీ చేయాలి

అనకాపల్లి టౌన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మైదాన ప్రాంతంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను 2023లో అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతానికి బదిలీ చేశారని, వారందరినీ తిరిగి మైదాన ప్రాంతానికి బదిలీ చేయాలని ఏపీటీఎఫ్ ఉపాధ్యాయుల బృందం కోరారు. ఈ మేరకు మంగళవారం ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రభుత్వ విప్ డాక్టర్ వేపాడ చిరంజీవిరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్సీని కలిసిన ఈ బృందంలో సంఘం జిల్లా అధ్యక్షులు చుక్కల కరుణాకర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.రామకృష్ణరావు తదితరులు ఉన్నారు.

కామ్రేడ్ బాలకృష్ణకు ఘన నివాళులు

అనకాపల్లి టౌన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): సీపీఎం సీనియర్ నేత దివంగత ఎ.బాలకృష్ణకు పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. సీపీఎం కార్యాలయంలో పార్టీ నాయకులు జి.కోటేశ్వరరావు, నాగేశ్వరరావు తదితరులు బాలకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో సీపీఎం ఎదుగుదలకు పునాది వేసిన వ్యక్తి బాలకృష్ణ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎనలేని పోరాటాలు చేశారన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పెంటకోట శ్రీనివాసరావు, బి. ఉమామహేశ్వరరావు, ఆర్. శంకరరావు, వీవీ శ్రీనివాసరావు, అల్లు రాజు, గంటా సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

హీరో వెంకటేశ్ అభిమానికి ఆర్థిక సాయం

అనకాపల్లి టౌన్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): వడ్లపూడి ప్రాంతానికి చెందిన సినీ హీరో వెంకటేశ్ అభిమాని గరికిపాటి రాజుకు మంగళవారం ఆంధ్రప్రదేశ్ వెంకటేశ్ హెల్పింగ్ హ్యాండ్స్ బృందం ఆర్థికసాయం అందజేసింది. ఇటీవల జరిగిన ఆటో ప్రమాదంలో రాజు ముక్కుకు సర్జరీ చేయించుకోలేక శ్వాస సంబంధిత వ్యాధితో బాధపడుతుంటే హెల్పింగ్ హ్యాండ్స్ బృందం మంగళవారం పరమేశ్వరి పార్కు జంక్షన్‌లో హ్యాండ్స్ బృందం రూ.20 వేలు అందజేశారు. సంస్థ వ్యవస్థాపకులు పి.చందు, వెంకటేశ్ అభిమానులు రోషన్, కె.నాగేశ్వరరావు, రాయి వెంకటరమణ, మాజీ కౌన్సిలర్ పీవీ జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే సదస్సులు



సదస్సులో రైతులు నుంచి అర్జీలు తీసుకుంటున్న డీటీ గణపతిరావు

సబ్బవరం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నదని డిప్యూటీ తహసీల్దార్ గణపతిరావు తెలిపారు. సబ్బవరం మేజరు పంచాయతీలోని సచివాలయంలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ గ్రామ సభల్లో ఆయన పాల్గొని రైతులు నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డీటీ మాట్లాడుతూ భూ సమస్యలపై రైతులు ఇకపై రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తరిగాల్సిన అవసరం లేదన్నారు. ఎటువంటి సమస్య ఉన్నా స్థానికంగానే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వీరయ్య, వీఆర్వోలు నూకరత్నం, అనంత్, సౌజన్య, సర్వేయర్లు లోకేశ్, రాంబాబు, సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు, ఉప సర్పంచ్ లక్ష్మణ, ఎంపీటీసీ సభ్యులు బైలపూడి దేముడుబాబు, గ్రామ పెద్దలు బాదిరెడ్డి లక్ష్మణ, పోతల కనకరాజు, ఎర్రంశెట్టి రాము, గొర్లి రమణ, రొంగలి శ్రీను, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ముస్తాబైన ఏయూ ప్రాంగణం

ప్రధానమంత్రి మోదీ సభకు ఏర్పాట్లు పూర్తి

- లక్షలాది మందిని తరలించేందుకు చర్యలు
- అడుగడుగునా మోహరించిన పోలీసులు

ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో బుధవారం సాయంత్రం నిర్వహించే ప్రధానమంత్రి నరేంద్రమోదీ బహిరంగ సభకు సర్వం సిద్ధమయింది. ప్రధాన వేదిక, బారికేడ్లు, ఇతర ఏర్పాట్లు పూర్తయ్యాయి. వంటిల్లు కూడలి నుంచి ప్రధాని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పాల్గొనే రోడ్‌షోకు ట్రయల్‌రన్ నిర్వహించారు. మరోవైపు సభకు లక్షలాదిగా ప్రజలను తరలించేందుకు కూటమి నేతలు కసరత్తు చేశారు. ఈ మేరకు వేలాదిగా వాహనాలను ఏర్పాటు చేశారు. వచ్చిన వారికి ఆహార పొట్లాలు, తాగునీరు అందిస్తారు. పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు.

- విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి


ప్రధాని మోదీ రోడ్‌షోకు సిద్ధం చేసిన వాహనం


ప్రధాని మోదీ రోడ్‌షో స్థలం వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యేలు గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు తదితరులు


సభా ప్రాంగణంలో పోలీసు అధికారులకు సూచనలిస్తున్న హోం మంత్రి అనిత


వేదిక వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్, జనసేన ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, సుందరపు, తదితరులు


ఏర్పాట్లపై ఎస్‌పీజీ సెక్యూరిటీ అధికారులతో చర్చిస్తున్న పోలీసు ఉన్నతాధికారులు


ఏర్పాట్లు పరిశీలిస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, తదితరులు


రోడ్‌షో ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న కూటమి జెండాలు


మద్దిలపాలెం బస్టాండ్ వద్ద తొలగించిన డివైడర్


సభా ప్రాంగణంలో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు


సభకు హాజరయ్యే జనాల కోసం సిద్ధం చేస్తున్న పులిహోర ప్యాకెట్లు


సభా ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

థాంగ్-టా పోటీల్లో సింహాద్రి ఎన్టీపీసీ విద్యార్థులకు పతకాలు



పతకాలు సాధించిన సింహాద్రి ఎన్టీపీసీ బాలభారతి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

పరవాడ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్‌లో ఈ నెల నాలుగు నుంచి ఆరో తేదీ వరకు నిర్వహించిన థాంగ్-టా జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో సింహాద్రి ఎన్టీపీసీ బాలభారతి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభచాటి పలు పతకాలు సాధించారు. సబ్ జూనియర్, సీనియర్ విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో సమీక్షా సాహూ 49 కేజీల విభాగంలో కాంస్య పతకం, కేకేఎస్ సాత్విక్ 37 కేజీల విభాగంలో కాంస్య పతకం, ఐ.చేతన్‌సాయి 53 కేజీల విభాగంలో కాంస్య పతకం, డి.ధనహర్షిణి 53 కేజీల విభాగంలో కాంస్య పతకం పొందారు. వీరిని ప్రిన్సిపాల్ వాసంతిదేవి, వ్యాయామ ఉపాధ్యాయుడు షెల్టన్ జేమ్స్, కోచ్ జి.పుష్పారావు అభినందించారు.

10న ఉమ్మడి జిల్లా విలువిద్య జట్టు ఎంపిక పోటీలు

విశాఖపట్నం స్పోర్ట్స్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి విశాఖ జిల్లా జూనియర్ పురుషులు, మహిళల విలువిద్య (ఆర్చరీ) జట్ల ఎంపిక పోటీలు ఈ నెల 10న సంస్కృతి స్కూల్‌లోని ఆర్చరీ క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్నట్టు జిల్లా విలువిద్య క్రీడాకారుల సంఘం కార్యదర్శి కె.నిశాంత్ తెలిపారు. ఇండియన్ రౌండ్, రికర్వ్, కాంపౌండ్ ఈవెంట్లలో జరిగే ఎంపిక పోటీల్లో పాల్గొనే ఆసక్తిగల క్రీడాకారులు ఉదయం 9 గంటలకు వయస్సు ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో క్రీడా ప్రాంగణం వద్ద హాజరు కావాలన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 23 నుంచి విజయవాడ వోల్గా అకాడమీలో జరిగే రాష్ట్ర స్థాయి టోర్నీలో పాల్గొంటారని పేర్కొన్నారు.

కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు 11కు వాయిదా

విశాఖపట్నం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా కైలాసగిరి రిజర్వ్ పోలీసు మైదానంలో పురుష అభ్యర్థులకు ఈ నెల 8న నిర్వహించనున్న దేహ దారుఢ్య పరీక్షలు ఈ నెల 11వ తేదీకి వాయిదా వేసినట్టు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని అభ్యర్థులు గమనించాలని కోరారు. కాగా, పురుష అభ్యర్థులకు మంగళవారం నిర్వహించిన దేహదారుఢ్య పరీక్షల్లో 251 మంది హాజరయ్యారన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎల్.మోహనరావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, ఏఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఎస్బీ, సైబర్ సెల్ ఇన్‌స్పెక్టర్‌లు టి.లక్ష్మి, టి.కళ్యాణి పాల్గొన్నారు.

బల్క్ డ్రగ్ పార్క్‌కు నేడు శ్రీకారం

... 5వ పేజీ తరువాయి

ఏపీఐఐసీ అధికారులు, కూటమి నాయకులు మంగళవారం ఇక్కడకు వచ్చి ఏర్పాట్లను పరిశీలించారు. రాజయ్యపేటలో మినీ సభకు ప్రజలను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సీఐ కుమారస్వామి, ఎస్ఐ సన్నిబాబు ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తుఏర్పాటు చేశారు.

కాగా తెలుగుదేశం పార్టీ గతంలో అధికారంలో వున్నప్పుడు 2014లో విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కోసం నక్కపల్లి మండలంలో ఏపీఐఐసీ ద్వారా పలు గ్రామాల్లో 2,100 ఎకరాలను సేకరించింది. రాజయ్యపేట, చందనాడ, వేంపాడు,డీఎల్‌పురం, బుచ్చిరాజుపేట గ్రామాల పరిధిలో వున్న ఈ భూముల్లోనే బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటు కానున్నది.

హంస వాహనంపై ఉపమాక వెంకన్న

నక్కపల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ఉపమాక క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం హంస వాహనంపై ఉపమాక వెంకన్న తిరువీధి సేవ ఘనంగా జరిగింది. ముందుగా ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హంసవాహనంపై స్వామివారిని, పల్లకీలో గోదాదేవి అమ్మవారిని అలంకరించి మాడవీధుల్లో తిరువీధి సేవ నిర్వహించారు. తిరుప్పావై పాశుర విన్నపం చేశారు. ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, అర్చకులు కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం సాయిగోపాలాచార్యులు, శ్రీనివాసాచార్యులు, నందూరి రాజగోపాలాచార్యులు తదితరులు పాల్గొన్నారు.


హంస వాహనంపై ఊరేగుతున్న స్వామివారు


ఉభయ దేవేరులతో భక్తులకు దర్శనమిస్తున్న స్వామివారు

ప్రధాని పర్యటనకు సర్వం సిద్ధం

... 5వ పేజీ తరువాయి

వాహనాలు బుధవారం ఉదయమే బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకల్లా సభా ప్రాంగణానికి చేరుకునేలా ఏర్పాట్లుచేశారు.

మూడు బ్లాక్‌లు

ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో రెండు వేదికలు ఏర్పాటుచేశారు. ఒకటి ప్రధాన వేదిక. ప్రధాని, ఇతర ప్రముఖులు ఆశీనులయ్యేలా భారీగా రూపొందించారు. మరొకటి సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన కోసం ఏర్పాటుచేశారు. ప్రాంగణంలో మూడు బ్లాక్‌లు నిర్మించారు. ప్రధాని, ఇతరులు కూర్చునే వేదికకు ఎదురుగా ఒక బ్లాక్, దానికి ఇరువైపులా రెండు ఏర్పాటుచేశారు. జనాల కోసం 27 గ్యాలరీలు ఏర్పాటుచేసి ఒక్కొక్క దానిలో రెండు వేలకుపైగా కుర్చీలు వేశారు. ప్రముఖుల కోసం మరో ఆరు గ్యాలరీలు కేటాయించారు. మంత్రుల కోసం ఒక గ్యాలరీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లకు ఒక గ్యాలరీ, కూటమి పార్టీలకు చెందిన నేతలకు మరో రెండు గ్యాలరీలు, అధికారులకు ఒకటి, ఎన్టీపీసీ అధికారులకు ఒక గ్యాలరీ కేటాయించారు. ప్రతి గ్యాలరీకి ఒక జిల్లా అధికారిని ఇన్‌చార్జిగా నియమించారు. ప్రతి గ్యాలరీలో ఎల్ఈడీ స్ర్కీన్లు ఏర్పాటుచేశారు. గ్యాలరీలో ఉన్నవారికి తాగునీరు అందించనున్నారు. మైదానం బయట బయో టాయ్‌లెట్లు అందుబాటులో ఉంచారు.

ఆరుబయట కూడా ఎల్ఈడీ స్ర్కీన్లు

ప్రధాన మైదానానికి ఎదురుగా ఉన్న మరో మైదానంలో 15 వేల మంది కూర్చునేలా టెంట్ వేసి కుర్చీలు ఏర్పాటుచేశారు. అయితే గ్యాలరీలు నిండిన తరువాత రెండో మైదానంలో కూర్చో బెడతారు. ఆ తరువాత వచ్చిన వారు బ్లాకులు బయట నిల్చుని ప్రధానమంత్రి ప్రసంగం వినేందుకు అనువుగా ఆరుబయట ఎల్ఈడీలు అమర్చారు.

వేదిక వరకూ రోడ్‌షో

కాగా ప్రధాన మోదీ ఎయిర్‌పోర్టు నుంచి రోడ్డు మార్గాన తాటిచెట్లపాలెం జంక్షన్, ఫ్లైఓవర్, దత్ ఐలాండ్ మీదుగా వెంకటాద్రి వంటిల్లు వద్దకు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్‌షోలో పాల్గొంటారు. రోడ్‌షో ప్రారంభం నుంచి వేదికపైకి వెళ్లేంత వరకూ జనాలు స్వాగతం పలికేలా రూట్ మ్యాప్ రూపొందించారు. బుధవారం సాయంత్రం 6.50 గంటల వరకూ సభ జరగనున్నందున ఫ్లడ్ లైట్లు ఏర్పాటుచేశారు. కాగా మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు మంత్రులు, కూటమి పార్టీల నేతలు, అధికారులు పలు దఫాలు మైదానానికి వచ్చి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

గురువులు అడ్డదారి

... 5వ పేజీ తరువాయి

అక్రమాలకు పాల్పడిన ఉపాధ్యాయుల పేర్లు వెల్లడించడానికి డిప్యూటీ డీఈవో ఇష్టపడలేదు. విచారణ నివేదికను డీఈవోకు అందజేస్తానని, సదరు ఉపాధ్యాయుల పేర్లను ఆయన వెల్లడిస్తారని చెప్పారు. దీనిపై డీఈవో గిడ్డి అప్పారావునాయుడుని 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా, ఇప్పటి వరకు ఇద్దరు ఉపాధ్యాయుల పేర్లు తన దృష్టికి వచ్చాయన్నారు. ఇంకా ఎవరైనా ఉన్నారేమోనని మండల విద్యా శాఖ అధికారులతో విచారణ చేయిస్తున్నానని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో పేర్లు నమోదు చేయించి, ప్రైవేటు పాఠశాలలో చదివించడం నేరమని అన్నారు.

ఎంఈవోల నుంచి నివేదికలు

ప్రభుత్వ పాఠశాలల్లో పేర్లు నమోదై, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల గురించి అధికారులు కూపీ లాగుతున్నారు. ఈ మేరకు మండల విద్యాశాఖాధికారుల నుంచి డీఈవో నివేదికలు తెప్పించుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి అటువంటివి ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని ఆదేశించారు. ఎంఈవోలు ప్రధానోపాధ్యాయుల నుంచి వివరణ తీసుకుంటున్నారు.

తాండవ రైతు ఆనందం

... 5వ పేజీ తరువాయి


మెయిన్ గేట్ల నుంచి వృథాగా పోతున్న నీరు

అందుతుందని చెబుతున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో గుమ్మిడిగొండ, ఆర్.కొత్తూరు, వెదురుపల్లి వద్ద కుడి కాలువపై దెబ్బతిన్న అక్విడక్టులకు మరమ్మతులు చేస్తారు. తాండవ మెయిన్ గేట్ల లీకేజీలను అరికట్టి నీరు వృథా కాకుండా చూస్తారు. బలిఘట్టం, నర్సీపట్నం కాలువల్లో పూడిక తీస్తారు. ప్రధాన కాలువల నుంచి పిల్ల కాలువలకు నీరు మళ్లించే రెగ్యులేటర్ల తలుపులు బాగు చేస్తారు. అత్యవసరంగా 18 పనులు చేయాలని గుర్తించగా 12 పనులకు ఇప్పటికే టెండర్లు ఖరారయ్యాయని, మిగిలిన పనులకు కూడా త్వరలో టెండర్లు పిలుస్తామని ప్రాజెక్టు డీఈఈ అనురాధ తెలిపారు. కాగా మరో 95 పనులకు రూ.13 కోట్లు మంజూరు చేయాలని అధికారుల ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, త్వరగా నిధులు మంజూరైతే వచ్చే ఖరీఫ్‌లోగా పనులు పూర్తిచేస్తామని తాండవ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కరక సత్యనారాయణ 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. తాండవ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు మంజూరు కోసం స్పీకర్ అయ్యన్నపాత్రుడు కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు.

నేటి ఏయూ పరీక్షలు వాయిదా

విశాఖపట్నం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలో బుధవారం జరగాల్సిన డిగ్రీ, పీజీ పరీక్షలను వాయిదా వేసినట్టు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటన సందర్భంగా విద్యార్థులు ఇబ్బందులు పడ కూడదన్న ఉద్దేశంతో వాయిదా వేశామని, మరలా ఈ పరీక్షలు ఎప్పుడు నిర్వహించేదీ త్వరలో ప్రకటిస్తామని వారు తెలిపారు.

పెంటకోట తీరంలో తాబేళ్ల కళేబరాలు

- పరిశ్రమల కాలుష్యమే కారణమని మత్స్యకారులు ఆరోపణ

పాయకరావుపేట రూరల్, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెంటకోట సముద్ర తీరానికి తాబేళ్ల కళేబరాలు కొట్టుకు వచ్చాయి. వీటిని చూసి మత్స్యకారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సముద్ర తీర ప్రాంతంలో ఉన్న రసాయన పరిశ్రమలు విడుదల చేసే కాలుష్య వ్యర్థాల కారణంగానే తాబేళ్లు మృతిచెందుతున్నాయని వారు ఆరోపించారు. సముద్రంలో ఇప్పటికే మత్స్య సంపద తగ్గిపోయి తాము జీవనోపాధి కోల్పోతున్నామని పెంటకోట, వెంకటనగరం, రాజవరం, పాల్మన్‌పేట, రత్నయ్యమ్మపేట తదితర గ్రామాలకు చెందిన మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తీర ప్రాంతంలో ఉన్న రొయ్యల హేచరీలు, ఫార్మా కంపెనీలు రసాయన వ్యర్థాలను శుద్ధి చేయకుండా గెడ్డలు, వాగుల ద్వారా సముద్రంలోకి వదిలేయడం వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని అన్నారు. 15 రోజుల కిందట రత్నయ్యమ్మపేట సముద్ర తీరంలో కూడా పెద్ద సంఖ్యలో తాబేళ్ల కళేబరాలు కనిపించినట్టు మత్స్యకారులు తెలిపారు.


పెంటకోట వద్ద సముద్ర తీరంలో తాబేళ్ల కళేబరాలు

క్రైం... crime news

ప్రమాదవశాత్తూ మినీ రిజర్వాయర్‌లో పడి గిరిజనుడి మృతి


వెంకటరావు (ఫైల్ ఫొటో)

డుంబ్రిగుడ, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొర్రాయి గ్రామంలో ఓ గిరిజనుడు ప్రమాదవశాత్తూ మినీ రిజర్వాయర్‌లో పడి మృతి చెందాడు. దీనికి సంబంధించి ఆ పంచాయతీ సర్పంచ్ కొములు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. కొర్రాయి గ్రామానికి చెందిన పంచాడి వెంకటరావు(44) మంగళవారం ఉదయం మినీ రిజర్వాయర్ వద్దకు కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లాడు. అయితే ప్రమాదవశాత్తూ మినీ రిజర్వాయర్‌లో పడి గల్లంతయ్యాడు. స్థానికులు గాలించినా ఫలితం లేకపోయింది. అతని కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మృతదేహాన్ని వెలికితీశారు. మృతదేహాన్ని అరకులోయ సీహెచ్‌సీకి పోలీసులు తరలించారు. పోస్టుమార్టం అనంతరం బాధిత కుటుంబీకులకు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్ఐ పాపినాయుడు తెలిపారు.

భార్య మందలించిందని ఆత్మహత్య


అప్పారావు మృతదేహం

కె.కోటపాడు, జనవరి 7(ఆంధ్రజ్యోతి): మద్యం తాగవద్దని భార్య మందలించడంతో ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. మండలంలోని పిండ్రంగి గ్రామానికి గొలగాన అప్పారావు (40) నిత్యం మద్యం తాగుతుండడంతో భార్య రామలక్ష్మి మందలించింది. దీంతో సోమవారం సాయంత్రం అప్పారావు పురుగుల మందు తాగాడు. గమనించిన భార్య వెంటనే కె.కోటపాడు ప్రభుత్వాస్పత్రికి తరలించింది. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం అప్పారావు మృతి చెందాడు. అప్పారావు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

32 కిలోల గంజాయి స్వాధీనం


పట్టుబడిన గంజాయి, నిందితులతో పోలీసులు

- భార్యాభర్తల అరెస్టు

జి.మాడుగుల, జనవరి 7(ఆంధ్రజ్యోతి) : మండల పరిధి జీఎం కొత్తూరు కూడలిలో 32 కిలోల గంజాయితో ఇద్దరిని అరెస్టు చేసినట్టు స్థానిక సీఐ బి.శ్రీనివాసరావు తెలిపారు. దీనికి సంబంధించి ఆయన తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. మంగళవారం జీఎం కొత్తూరు కూడలిలో పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో పెదబయలు మండలం వెల్లపల్లి గ్రామానికి చెందిన భార్యాభర్తలు కిలో సుబ్బారావు, జ్యోతి ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఆపి సోదా చేశారు. వారి వద్ద 32 కిలోల గంజాయి లభ్యం కావడంతో స్వాధీనం చేసుకున్నారు. వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు సీఐ తెలిపారు.

న్యాయంపూడిలో బంగారం, వెండి చోరీ

నక్కపల్లి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని న్యాయంపూడి గ్రామంలో తాళం వేసి వున్న ఒక ఇంటిలో చోరీ జరిగినట్టు ఎస్ఐ సన్నిబాబు చెప్పారు. నాగనబోయిన వెంకట్రాజు జాతీయ రహదారి పక్కనున్న ఇంటిలో నివాసం వుంటున్నారు. సోమవారం రాత్రి ఇంటిలో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు తలుపుల గొళ్లం పగులగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు. బీరువాలో వున్న నాలుగు తులాల బంగారం, 20 తులాల వెండి, రూ.10 వేల నగదు అపహరించుకుపోయారు. బాధితుడు వెంకట్రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అనకాపల్లి నుంచి క్లూస్‌టీం వచ్చి చోరీకి సంబంధించి ఆధారాలను సేకరించింది.

చికెన్ ధరలు	
బ్యాగ్	రూ.లలో
రైతు ధర	102.00
లైవ్ ధర	122.00
విత్ స్కిన్	214.00
స్కిన్ లెస్	224.00

కోడి గుడ్లు (నెక్)	
వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	510
విజయనగరం	514
శ్రీకాకుళం	514